ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
బుధవారం 30, ఆగష్టు 2023 16 పేజీలు

## మున్నేరు వరద బాధితులకు గృహ వినియోగ వస్తువులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ



8వ పేజీలో...



2లో...





**కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రం నడిబొడ్డున ప్రజలకు ఉపయోగపడేందుకు వీలుగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రగతిమైదాన్ అంటూ నామకరణం చేసి గ్రౌండ్‌ను ఏర్పాటు చేశారు. అయితే అది కూడా మూన్నాళ్ల ముచ్చటగానే ఉందని చెప్పవచ్చు. గ్రౌండ్ నిర్వహణ సరిగా లేదని, ప్రస్తుత వర్షాకాలంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో వాకింగ్ చేసేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ వాకర్స్ అగచాట్లు పడుతున్నారు.

# వాకర్ల.. అగచాట్లు

- ఏపుగా పెరిగిన మొక్కలతో ఇబ్బందులు
- ప్రగతి మైదానం నిర్వహణను పూర్తిగా వదిలేసిన అధికారులు
- పేరుకే కోట్లలో బడ్జెట్... ఫలితం మాత్రం శూన్యం
- కలెక్టర్ గారు దీనిపై దృష్టి సారిస్తారో లేదో చూడాలి



9లో...

# ముట్టడి.. కట్టడి



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలో మంగళవారం వరుస ఆందోళనల నేపథ్యంలో పోలీసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. నగరంలోని 54వ డివిజన్‌లో రోడ్డు విస్తరణ పనుల్లో పక్షపాతాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించగా, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సహాయక ఏఎన్‌ఎంలు మంత్రి పువ్వాడ కార్యాలయ ముట్టడికి యత్నించారు. ఈ నేపథ్యంలో స్వల్ప ఉద్రిక్తతలు కూడా చోటుచేసుకోవడంతో పోలీసులు ఉరుకులు, పరుగులు పెట్టాల్సి వచ్చింది. చివరకు ఆందోళనకారులను అదుపులోకి తీసుకోవడం ద్వారా పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## మాతాశిశు కేంద్రంలో..

# శిశువు మృతి

### - డాక్టర్‌తో సహా ఐదుగురిని సస్పెండ్ చేసిన ఆస్పత్రి సూపరింటెండెంట్

2లో...




**కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని రామవరంలో ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో రెండు రోజుల శిశువు మృతి చెందింది. దీనికి కారణం వైద్యుడి నిర్లక్ష్యమే అంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై డాక్టర్‌తో సహా ఇద్దరు ఏఎన్‌ఎంలు, ఇద్దరు అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... దమ్మపేట మండలం మొండివరం గ్రామానికి చెందిన



అల్లి శిరీష ఆదివారం రామవరంలోని మాతాశిశు ఆరోగ్యకేంద్రానికి ఆదివారం పురిటినొప్పులతో వచ్చింది. సోమవారం ఆమె కవల పిల్లలకు జన్మనిచ్చింది. ఒకే కాన్పులో బాబు, పాప పుట్టారు. అయితే పాప పరిస్థితి విషమంగా ఉందని వైద్య పరీక్షలు చేశారు. స్థానికంగా





16వ పేజీలో...

## భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం రెగ్యులర్ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం రెగ్యులర్ కార్య నిర్వహణాధికారి(ఈవో)గా ఎల్. రమాదేవి మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఈమె భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ అధికారిణిగా బాధ్యతలు నిర్వహిస్తూ కార్య నిర్వహణాది. కారిగా అదనపు బాధ్యలు నిర్వర్తించగా మంగళవారం రెగ్యులర్ ఈవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు.



16వ పేజీలో...

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

ధరణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ధరణి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, మీ సేవా, పెండింగ్ మీ సేవా ధృవీకరణ పత్రాలు, జీవో నంబర్ 58,59,76, సీతమ్మసాగర్, దేవాదాయ, రెవెన్యూ, అటవీ భూములపై సంబంధిత అధికారులతో సేమీక్షించారు.

## సెప్టెంబర్ I నుండి అగ్నివీర్

# రిక్రూట్‌మెంట్ ర్యాలీ

### అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్ వీపీ గౌతమ్

సెప్టెంబర్ 1 నుండి చేపట్టే అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్మీ సబ్ మేజర్ వర్జిలాల్ జల్‌తో కావాల్సిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.



16వ పేజీలో...

# వాకర్ల అగచాట్లు...

**(మొదటి పేజీ తరువాయి..)**

పేరుకే ప్రగతి... కానీ గ్రౌండ్‌లో అసలు అదెక్కడుందో కూడా కనపడటం లేదు. ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటే మాత్రం అధికారులు ఆ వారం రోజులు హడావుడి చేసి అందంగా ముస్తాబు చేశారు. ఆ తర్వాత శరామామూలే అవుతోంది. పట్టణ ప్రజలంతా సింగరేణి ప్రకాశం స్టేడియంలోనే వాకింగ్ చేసేందుకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడేవారు. అందుకే అందరికీ అనువుగా ఉండేందుకు ప్రగతి మైదాన్‌ను కోట్ల రూపాయలు వెచ్చించి చదునుచేసి చుట్టూ ప్రహరీగోడ కట్టారు. అందరికోసం వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. ఓపెన్ జిమ్‌ను కూడా కల్పించారు. అయితే రోజులు గడుస్తున్న కొద్ది గ్రౌండ్ నిర్వహణ కూడా తగ్గిపోతోంది. అసలే వర్షాకాలం దానికి తోడు ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలతో తెల్లవారు జామున వాకింగ్ చేయాలంటేనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఏ పొదలోంచి ఏ పాము, విష పురుగులు వస్తాయోనంటూ బిక్కుబిక్కుమంటూ వాకింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొందని చెప్తున్నారు.

**- పేరుకే కోట్లలో బడ్జెట్... ఫలితం శూన్యం...**

ప్రగతి మైదాన్ అంటూ పేరు పెట్టారు కానీ గ్రౌండ్ మాత్రం ఎక్కడా ప్రగతి కనిపించడం లేదు. ప్రగతి మైదాన్‌లో వసతులు అన్ని నిల్‌గానే ఉన్నాయి. వాకర్స్‌కు ఇబ్బంది కరంగా మారినా కానీ అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రగతి మైదాన్‌లో ఉన్న మరుగుదొడ్లు కూడా నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో వాకర్స్ ఏ చిన్న అవసరం అయినా సరే ఎటు వెళ్లాలో తెలియడం లేదంటూ చెప్తున్నారు. పురుషులు అయితే ఏదో అనుకోవచ్చు కానీ మహిళలు, యువతులు వాకింగ్ చేసే సమయంలో వాష్‌రూమ్‌ల కోసం అయితే నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

**- ఏదైనా సందర్భాలు ఉంటే తప్ప కన్నెత్తి చూడని వైనం...**

ప్రగతి మైదాన్... ఇది ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న గ్రౌండ్.. పంద్రాగస్టు, గణతంత్ర దినోత్సవ వేడుకలు, ఇతర కార్యక్రమాలు సమయాల్లో అధికారులు మరింత హడావుడి చేస్తారు. పారిశుధ్య సిబ్బందితో వారం రోజుల పాటు చెత్త చెదారం లేకుండా చేస్తున్నారు. ఎవరైనా మంత్రులు వస్తే ఇక చెప్పనక్కరలేదు. వారు వచ్చే రోజు పట్టణం అంతా సుందరంగా కనపడాలి, సభ జరిగే ప్రాంతం చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయిస్తారు. ఆ మరునాడు ఆ ప్రాంతం వైపు కూడా ఎవరు చూడరు. దీంతో ప్రగతిమైదాన్‌కు వెళ్లే వాకర్లు, క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ గారు ప్రగతిమైదాన్‌పై దృష్టి సారించాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

**- తెల్లవారుజామునే వెళ్లాలంటే భయమేస్తోంది : బలపటి రాజు, రామాటాకీస్ ఏరియా, వాకర్**



రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేస్తాను. ప్రస్తుత ఉద్యోగ, వ్యాపార బిజీ లైఫ్‌లో ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం అందరూ మర్చిపోయారు. అలా మాకు ఖాళీగా ఉన్న సమయంలో తెల్లవారు జామున, సాయంత్రం వేళ వాకింగ్ కోసం ప్రగతి మైదాన్‌కు వెళ్తున్నాం. అయితే తెల్లవారు జామున వాకింగ్ చేయాలంటే ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలతో నానా తంటాలు పడుతున్నాం. ఎప్పుడు ఏం వస్తుందో, అసలు విష సర్పాలు వచ్చినా ఆశ్చర్యపోక తప్పదు. కలెక్టర్



స్పందించి ప్రగతి మైదాన్‌ను శుభ్రం చేయించాలి.

**- వసతులు కల్పించాలి: తుమ్మ వెంకట్, వాకర్**



రోజూ ప్రగతి మైదాన్‌లో నేను నా స్నేహితులతో కలిసి వాకింగ్ చేయడానికి వెళ్తాను. సాయంత్రం డ్యూటీ అయిన తర్వాత కూడా వెళ్తాను. అయితే వాకింగ్ ట్రాక్ వద్ద పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం బాగా ఉంది. అందుకే వాకింగ్ చేసే సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. అదే విధంగా గ్రౌండ్‌లో ఉన్న మరుగుదొడ్లు కూడా పనిచేయడం లేదు. అత్యవసరం అయితే అనేక ఇబ్బందులు పడక తప్పడం లేదు. వాకర్లు, క్రీడాకారుల ఇక్కట్లను గమనించి సరైన వసతులు కల్పించాలి.

**- మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నాం : బుర్రా మాధురి, గుండాల నాగలక్ష్మీ, కొత్తగూడెం**



ప్రగతి మైదాన్‌లో రోజు వాకింగ్‌కు వెళ్తాం. ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, వాకింగ్ ట్రాక్ పక్కనే ఉన్న చెత్త చెదారం, ఏపుగా పెరిగిన గడ్డితో అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఉన్న మరుగుదొడ్లు కూడా పనిచేయడం లేదు. ఏదైనా అత్యవసరం అయితే మా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మా గోడు ఎవరికి చెప్పుకోవాలి. కలెక్టర్ మేడం స్పందించి ప్రగతిమైదాన్‌ను మరింత అభివృద్ధి చేయాలి.

**- నిర్వహణ మర్చిపోయారు : ఉప్పాడి కల్యాణ్ మోహన్, కొత్తగూడెం**



అధికారులు ఆర్భాటంగా ప్రగతి మైదాన్‌ను ఏర్పాటు చేశారు కానీ నిర్వహణ మాత్రం మర్చిపోయారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉన్న ఈ ప్రగతి మైదాన్ పట్ల మున్సిపల్ అధికారులు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారు. స్టార్టింగ్‌లో బాగానే ఉంది. కానీ ఇప్పుడు మాత్రం పిచ్చిమొక్కలతో ఒక అరణ్యంగా కనిపిస్తోంది.



# ఆర్ఎంపీప్రీఎంపీ క్లీనిక్‌లను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలంలోని పీహెచ్‌సీ ఎంపీ బంజర పరిధిలో గల లక్ష్మీపురం గ్రామం నందు జ్వర పీడితులు, అనుమానిత డెంగ్యూ కేసులు గురించి జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గోంది వెంకటేశ్వర్లు మంగళవారం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గ్రామంలో డాక్టర్ ఎం.లక్ష్మీసాహితి ఆధ్వర్యంలో గత 2 రోజులుగా లక్ష్మీపురం గ్రామంలో వైద్యాశిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. జ్వరపీడితులు నుండి రక్త నమూనాలను స్వీకరించడం జరిగింది. గ్రామంలో ఆశాలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు బీడింగ్ చెకర్స్‌తో టీమ్‌గా ఏర్పాడి ఫైరిత్రమ్ స్ప్రే చేయించడం జరిగింది. రాపిడ్ ఫీవర్ సర్వే, యూరిటిలార్వా కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఏఎంఓ





హెల్త్ క్యాంపు పరిశీలన అనంతరం స్థానిక ల్యాబరేటరీ, లక్ష్మీపురంలో ఉన్న 3 ఆర్ఎంపీ పీఎంపీ క్లీనిక్‌లను తనిఖీ చేసి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం.సత్యవతి, ఎస్‌యుఓ జీతు, హెచ్ఎస్ రమణమూర్తి, హెచ్‌వీ సదాల దేవి, స్థానిక ఏఎన్ఎం, ఆశా, హెచ్ఏలు పాల్గొన్నారు.

# మాతాశిశు కేంద్రంలో శిశువు మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉన్న పిల్లల వైద్యుడు సకాలంలో స్పందించకపోవడంతో పాప చనిపోయింది. దీనికి కారణం వైద్యుడి నిర్లక్ష్యమే అంటూ బంధువులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కుమారస్వామి అక్కడికి చేరుకొని ఆరా తీశారు. సకాలంలో వైద్యం అందించకపోవడం వల్లనే శిశువు మృతి చెందినట్లు గమనించారు. దీంతో పిల్లల డాక్టర్‌తో సహా ఇద్దరు ఏఎన్ఎంలు, ఇద్దరు అవుట్ సోర్సింగ్ సిబ్బందిపై వేటు విధించారు.

# భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన రాఘవరాజు, విమల దంపతులు రూ.1లక్ష విరాళంగా దేవస్థాన అధికారులు అందజేశారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఆవరణంలో శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# శాంతిభద్రతలు కాపాడే పోలీసులపై దౌర్జన్యం

**-ఖమ్మంలో పోలీసులపై కాంగ్రెస్ కార్పొరేటర్ అమానుష దాడి**

**-వన్ టౌన్ సీఐని నోటితో కొరికి గాయపర్చిన మిక్కిలినేని మంజుల**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం మున్సిపాలిటీ వద్ద కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేస్తున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన ఖమ్మం వన్ టౌన్ సీఐని మహిళ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నోటితో కొరికి గాయపర్చారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా విధులలో ఉన్న అధికారిని గాయపర్చారు. కాంగ్రెస్ కార్పొరేటర్ చేసిన అమానుష దాడి పట్ల పోలీసులపైనే కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం ఏంటి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త**

ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిఆర్‌డిఏ సన్యాసయ్యలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే విశాలమైన క్రీడా మైదానాలు ఉన్నాయని వ్యాయామ ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తూ గ్రామస్థాయి నుండి జాతీయస్థాయికి ఎదిగే విధంగా కృషిచేయాలన్నారు. అనంతరం ఇనుగుర్తి వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ

**పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**

మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన దయ్యాల కార్తిక్ సతీమణి అనూష మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనూష మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బల్లు రమేష్, మంద నాగరాజు, అల్లం రఘునారాయణ పాల్గొన్నారు.

## జిల్లా సాధన కోసం పోరాడి కోర్టుల చుట్టూ తిరుగుతున్న నేతలు



*సత్తుపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణ విద్య, వైద్య, రాజకీయ, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వ్యాపారాలలో దినదినాభివృద్ధి చెందుతూ వస్తున్నటువంటి సత్తుపల్లిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని దాదాపు మూడు సంవత్సరాల క్రితం 101 సంఘాలతో 129 రోజుల పాటు ఉద్యమం చేసి రాష్ట్ర స్థాయిలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక పోవడంతో జేఏసీ నాయకులు వెనక్కి తగ్గకుండా ఉధ్యమాలు చేస్తుంటే 2019లో అక్రమ కేసులు బనాయించారు. అప్పటి నుండి జిల్లా సాధన కోసం ఉధ్యమాలు ఎవరైతే చేశారో ఇప్పటికీ ఖమ్మం కోర్టు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. సత్తుపల్లిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే ఆంధ్రా సరిహద్దు అయినటువంటి కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు సరిహద్దుల్లో ఉండటం వల్ల నూతనంగా ఏర్పాటు చేయబోయే ఈ జిల్లాకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, జిల్లా సాధన కమిటి కన్వీనర్ ఉడతనేని అప్పారావు, జేఏసీ సభ్యులు, సొసైటీ సంఘం ఉపాధ్యక్షులు గాదె చెన్నకేశ్వరరావు, సీపీఐ నాయకులు తడికమళ్ల యోబు, కాంగ్రెస్ నాయకులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి , దాసేపల్లి చారి, చెట్టుమాల ఈశ్వర్, బాస్కర్, జాగృతి సాగర్‌లు జిల్లా సాధన కోసం ఉధ్యమాన్ని చేస్తే వీరిపై కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఏర్పాటు ఏమో కాని వీరు మాత్రం మూడేళ్ల నుండి కోర్డుల చుట్టూ తిరగడం తప్పడం లేదు. వీరిపై పెట్టిన కేసులలో భాగంగా మంగళవారం ఖమ్మం కోర్టుకు హాజరు కావాల్సి వచ్చింది.

## ఓటుపై అవగాహన కల్పించిన ఆర్డీవో



*సత్తుపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత పవిత్రమైందని ఇటువంటి ఓటును దుర్వినియోగం కాకుండా వినియోగించుకోవాలని విద్యార్థినీ, విద్యార్ధులకు కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి వివరించారు. సత్తుపల్లి సమీపంలోని కొత్తూరులో గల మధర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఓటు హక్కు వినియోగం పై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని, ఓటరుగా నమోదైనటువంటి విద్యార్థినీ, విద్యార్ధులు భవిష్యత్‌లో ఓటను పవిత్రంగా భావించి మంచి నాయకులను ఎన్నుకునే బాధ్యత మీ అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యోగీశ్వరరావు, ఎంపిడిఓ జయరామ్, కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.హరికృష్ణ, విద్యార్థినీ, విద్యార్ధులు పాల్గొన్నారు.

## క్రీడాసామాగ్రి, కుర్చీలు అందజేత

*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*

మీనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా సామాగ్రి, కుర్చీలు అందించిన లక్కిరెడ్డి పుల్లారెడ్డి కుమారుడు లక్కిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి యుఎస్ఏ రూ.17వేలతో గ్రామసర్పంచ్ వేమిరెడ్డి అనురాధ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ కుడుముల మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీఎస్, ఎస్ఎంసీ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, యూత్ నాయకులు షేక్ సుభాని, మారపోగు జమలయ్య, రావూరి రాంబాబు, యన్నం సాయిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలని వినతి



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త 29*

ఎన్నిల సమయంలో పాలక బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విశ్మరించిందని టీడీపీ నియోజకర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆరోపించారు. మంగళవారం టీడీపీ అధ్యర్యంలో తహశీల్ధార్‌ను కలిసి ప్రభుత్వం నుంచి ఆర్హ్లైన పేదలకులందాల్సిన ప్రభుత్వ పథకాలు అందటంలేదని, ఎన్నిల సమయంలో నిరుధ్యోగ భృత్తి రూ. 3వేలు చెల్లించాలని, ప్రతతి బీసీ కుటుంబానికి రూ. లక్ష వివ్వాలని, పేదలకు ఇంటి స్థలం, గృలక్ష్మి పథకం ఇవ్వాలని, రైతులకు రుణమఫీ చేయాలని వినతి పత్రం రూపంలో తహశీల్ధార్‌కు అందజేశారు. అయన వెంట టీడీపి నాయకులు రమేష్, శ్యామ్, నర్స న్న, శీహరి, రామయ్యరవవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం



*ఇల్లందు,అర్బన్ ప్రబాతవార్త29*

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలు సుభిక్షంగ ఉంటారని కాంగ్రెస్ పాలనలోనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని జేడ్పీ చైర్మన్ కోరం కనకయ్యఅన్నారు. మంగళావారం పట్టణంలోని 22, 23, 24, వార్డ్‌ల్లో పర్యంటించిన అయన రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలకు చేసేసంక్షేమ పథకాలను గురించి ఇంటింటికి తిరుగుతు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను విస్మరిస్తున్న తీరును వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్ళీ కొత్త, కొత్త పథకాలతో ప్రజల ముందఉ వస్తన్న బీఆర్ఎస్ ప్రభుత్వానన్ని నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వప్తే రూ. 500లకు గ్యాస్ సిలెండర్, రూ. 5లక్షల ఇంటి నిర్మాణ, పూర్తిస్ధయిలో రైతురుణ మాఫీ వంటి పథకాలు అమలు చేసస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమూనులఉ పాల్గొన్నారు.

## 108 కేజీల గంజాయి పట్టివేత

*పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని ఇందిరాకాలనీ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా 108 కేజీల గంజాయిని పట్టుకున్నారు. భద్రాచలం వైపు నుంచి పాల్వంచ వస్తున్న రెండు కార్లు అనుమానంగా కనిపించగా వాటిని ఆపి తనిఖీ చేయగా వాటిలో ప్రభుత్వం నిషేదించినటువంటి గంజాయి పట్టుబడింది. వెంటనే ఆ వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాల్వంచ పోలీసుల పంచల సమక్షంలో పంచనామా నిర్వహించారు. వంకర సురేందర్, భయముత్తగా వెంకటరమణ, కుంచెపు కృష్ణమూర్తి, బడా మోహన్‌రెడ్డిలు ఆంధ్రప్రదేశ్ రాష్టం సత్యసాయి జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారి వద్ద నుంచి 108 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 21,60,000 ఉంటుందని తెలిపారు. ఈ గంజాయిని చింతూరు నుంచి బెంగుళూరు వైపు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.



## నేరాలు-దారుణాలు

## నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి

*కల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*



నీటి తొట్టిలో పడి చిన్నారి మృతిచెందిన సంఘటన కల్లూరు మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... బ్రతుకు దెరువు కోసం రాజస్థాన్ నుండి వచ్చి కల్లూరు అంబేద్కర్ నగర్‌లో నివాశముంటున్న రాజస్థానీయులు వ్యాపార పనుల నిమిత్తం నిమఘ్న మవ్వగా వారి చిన్నారి (2) ఆడుకుంటూ నీటి తొట్టిలో పడి మృతిచెందింది. దీంతో ఒక్కసారిగా అంబేద్కర్ నగర్‌లో విషాధఛాయలు అలుముకున్నాయి. పాప కుటుంబీకులు శోక సముద్రంలో మునిగారు.

## సీపీఎస్‌ను సత్వరమే రద్దు చేయాలి

*కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే ప్రభుత్వం చేపట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వై.పద్మ, జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్‌డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యల సాధన కోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నా విజయవంతం కోరుతూ కామేపల్లి మండలంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని దీంతో సమస్యలు పరిష్కారం కావట్లేదని అట్టి సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సీపీఎస్‌ని రద్దు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్స్ కేలు వర్తింపజేయాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ కమిషన్ వేసి ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కామేపల్లి, కారేపల్లి మండలాల అధ్యక్ష కార్యదర్శులు మున్వర్, జి.విద్యాసాగర్, వెంకటేశ్వరరావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు జయంతి వేడుకలు



*కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష ప్రాధాన్యత, ఔనత్యమును విద్యార్ధులకు వివరించారు. విద్యార్ధులచే తెలుగు పద్యాలు, గేయాలను పాడించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఎస్.నాగిరెడ్డి, విద్యార్ధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలి: ట్రాన్స్‌కో

*కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు తమ వ్యవసాయ మోటార్ల వద్ద కెపాసీటర్లను విధిగా బిగించుకొని వ్యవసాయ మోటారులు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా విద్యుత్ శాఖకు సహకరించాలని కామేపల్లి మండలం కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏడి వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు కోరారు. మంగళవారం ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి రైతులు, విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు. విద్యుత్ వినియోగదారులు వాతావరణంలో మార్పులు, వర్షాలు పడని కారణంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవ్వడంతో వ్యవసాయ రంగ విద్యుత్ వినియోగం ఎక్కువ అవడంతో విద్యుత్ మోటార్లపై ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారము పడి ట్రాన్స్ ఫార్మర్‌లు కాలిపోతున్నాయని తెలిపారు. అదనపు భారం పడి అవి కాలిపోకుండా తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.




# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-పొడిబట్టలు ధరించాలి : డా.పుల్లారెడ్డి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఆశ్రమ పాఠశాలలో ఉంటున్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పొడి బట్టలను ధరించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి విద్యార్థినిలకు వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ గిరిజన పాఠశాలల్లో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 89 మంది విద్యార్థినిలకు వైద్యపరీక్షలు నిర్వహించి శ్వాసకోశ ఇబ్బంది, జలుబు, దగ్గు, ఎలర్జీ వంటి వ్యాధులకు



చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీరునే తాగాలని ఆయన తెలిపారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలోని డ్రైడే, ఫివర్ సర్వే కార్యక్రమాన్ని వైద్యసిబ్బందితో కలిసి నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులైన డెంగ్యూ మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతి మంగళ, శుక్ర వారాలు డ్రైడేగా పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం.నాగమణి, సూపర్‌వైజర్ శ్యామల, ఏఎన్ఎం లీలాకుమారి, హెల్త్ అసిస్టెంట్ ఎం.గంగాధర్, పలువురు వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సారపాక, ప్రభాతవార్త:



మండలంలోని సారపాక పట్టణంలోని పలు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేణులు రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటున్నా వారికి ఉపసమనం పొందేటందుకు గొడుగులు పంపిణీ చేశామని అన్నారు. రోజంతా ఎండనక వాననక చిరు వ్యాపారం నిర్వహించుకుంటున్న మహిళలు వృద్దులకు తాత్కాలిక నీడను ఇవ్వాలనే ఉద్దేవంతోఓ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషితో ట్రస్ట్ ఆధ్వర్యంలో అద్భుతమైన గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వారు అన్నారు.

## శ్రీనగర్ కాలనీలో ఆయుర్వేద, హోమియోపతి వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ శ్రీనగర్ కాలనీ గ్రామంలో ఉచిత ఆయుర్వేద, హోమియోపతి వైద్యశిబిరాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ జుంజురి లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు మంగళవారం ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో వివిధ రకాల వ్యాధులు, కీళ్ళనొప్పులు, షుగర్, గ్యాస్ట్రిక్ ఉబ్బసం తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైథిలిరామస్వరూప్, శివనంద ఆశ్రమ సభ్యులు లక్ష్మీ, అన్నపూర్ణ, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసిబ్బంది జుంజురి జైసింహా, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మత్తులు చేపట్టాలి

**-లీకేజీలను అరికట్టాలి .. బీఎస్పీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో ప్రధాన రహదారి భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి పక్కన అనేక ప్రాంతాలలో మిషన్ భగీరథ పైపులైన్‌లు లీకేజీ అయ్యి రహదారి మరమ్మత్తులకు గురవుతుందని, తద్వారా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని సంబంధిత అధికారులు లీకేజీలను అరికట్టాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కంచర్ల సింహాద్రి, సోందె వెంకటరాజులు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని నల్లబెల్లి, ములకపాడు గ్రామాల వద్ద ప్రధాన రహదారిపై లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైపులైన్ ప్రాంతాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అధికారులు, మిషన్ భగీరథ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పైపులైన్ లీకేజీలు అరికట్టుటకు గోతులు తీసి వదిలిపెట్టడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రహదారి పక్కనే నీళ్ళు లీక్ అవ్వడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మండలంలోని చిన్ననల్లబెల్లి, ములకపాడు గ్రామాల వద్ద నిత్యం నీళ్ళతో రహదారులు నిండిపోయి ఉన్నాయని, దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆరోపించారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మత్తులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కనుకు సాగర్, కొప్పుల నారాయణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోడల్ స్కూల్ కిన్నెరసానిలో క్రీడా దినోత్సవం

సారపాక ప్రభాతవార్త:



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం మోడల్ స్కూల్ కిన్నెరసాని నందు క్రీడా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్వంచ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ కార్తీక్ విచ్చేసి క్రీడా దినోత్సవం ప్రాముఖ్యతను, విద్యార్థులు క్రీడలతోపాటు క్రమశిక్షణను కలిగి ఉండాలని, ఈ యొక్క క్రీడా దినోత్సవం రోజున నిర్వహించిన 2కే రన్‌లో విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. మనదేశంలో జాతీయ క్రీడా దినోత్సం ప్రముఖ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ పాఠశాల నుంచి జాతీయస్థాయిలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.చందు, డాక్టర్ వీర నాయక్, ఉపాధ్యాయులు శంకర్, పి.వెంకటేశ్వర్లు, రాంబాబు, నాగరాజు, వీరన్న, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

సారపాక ప్రభాతవార్త:



స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్ నందు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవంను బ్రిలియంట్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషా ప్రాముఖ్యతపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని బ్రిలియంట్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ మన మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకున్న మన అమ్మ బాష అయినటువంటి తెలుగు భాషను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. బ్రిలియంట్ విద్యాసంస్థల తరపున తెలుగు ఉపాధ్యాయురాలిని శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వ గురు వరల్డ్ రికార్డ్ అందుకున్న శ్రీ నృసింహ సేవా వాహిని

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



శ్రీ అహోబిలం మఠం వేదికగా విశ్వ గురు వరల్డ్ రికార్డ్ శ్రీ నృసింహ సేవా వాహిని అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. రైతుని ఆదరించడం రైతును గౌరవించడం మనందరి బాధ్యత అని, ఆ రైతే లేకపోతే మన మనుగడ కష్టమని కష్టాలలో ఉన్న రైతుకి మన వంతు సహకారం అందించడమే నిజమైన మానవత్వమని, రైతులకు సేవ చేసుకోవడం నిజంగా మా సంస్థ చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని, ఈ విశ్వగురు వరల్డ్ రికార్డుని రైతన్నలకే అంకితం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ స్థాపకులు సత్యవోలు రాంబాబు, నవభారత్ కల్చరల్ మెంబర్ శ్రీనివాస్, ట్రస్టీ శ్రీధర్ శర్మ, వేద పండితులు శ్రీనివాస శర్మ, పవన్ శర్మ, నవీన్‌లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

మునగాల, ఆగస్టు 29 (ప్రభాతవార్త

సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో రావుల పెంట వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని, నేల బీటలుబారుతుందన్నారు. సాగర్ ప్రాజెక్టులో 418 అడుగుల నీటి మట్టం ఉన్నప్పుడే నీటిని విడుదల చేసిన ప్రభుత్వం ప్రస్తుతం 520 అడుగుల నీటిమట్టం ఉన్నా ఎందుకు నీరు విడుదల చేయడం లేదో రైతులకు తెలపాలన్నారు. వెంటనే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని లేని పక్షంలో సాగర్ సీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, వ్యకాస మండల ఉపాధ్యక్షుడు ములకలపల్లి సైదులు, రావులపెంట శ్రీను, ముంత సాయి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# బడుగు, బలహీన వర్గాలకు అండగా బుసిరెడ్డి పౌండేషన్

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 29:



విద్యార్థులకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని హజారీ గూడెం, నాయుడుపాలెం, చల్మారెడ్డిగూడెం, కొట్టాల, సూరేపల్లి గ్రామాల్లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో, హాలియాలోని నిర్మల పాఠశాలలోని సుమారు 250 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, పాఠశాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తనను సంప్రదిం చాలని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లోని కొంత మంది నిరుపేదలకు ఒక్కోక్కరికి 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసి గ్రామాల్లో పూలమొక్కలు, జ్యూట్ బ్యాగుల ను పంపిణీ చేశారు. కార్య క్రమం లో తిరుమలగిరి మండల వైస్ ఎం ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్, చింతకాయల వెంకటేశ్వర్లు, రాంబాబు నాయు డు, శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నరేష్‌నాయక్, ఉప సర్పంచ్ జలీల్‌పాషా, రావులచినబిక్షం, మారయ్య, బుర్రి రాంరెడ్డి, రావుల శ్రీను, కొండేటి నాగయ్య, రావుల అంజనేయులు, వీపీఎస్ ప్రసాద్, భాస్కర్ రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, లింగస్వామి, వాడపల్లి శ్రీను, రమేష్‌చారి, అబ్దుల్ కరీం, సుదర్శన్‌రెడ్డి, అనుముల కోటేష్, శివానందరెడ్డి పాల్గొన్నారు.

# హామీలు అమలుపరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: మువ్వా అరుణ్‌కుమార్

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 29:

హామీలను అమలుపరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైఫల్యాలు నిరసిస్తూ అనుముల మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్న ప్రతి పేదవారికి మేనిఫేస్టోలో పెట్టిన విధంగా 5 నుంచి 6 లక్షల రూపాయలు ఇవ్వాలని, కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారునికి గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలన్నారు. నిరుద్యోగ భృతి 3,016 ఇచ్చుకుంటూ వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ



వడ్డీతో సహా చెల్లించాలని ధరణిలో ఉన్న లోపాలను సరిచేస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనుముల మండల అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు మంద తిరుపతయ్య, కంచెర్ల వెంకన్న, కర్నె రమణారెడ్డి, వేముల రామస్వామి, ముజ్జా రవి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 29:



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా భారత హాకీ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న మాట్లాడుతూ భారతీయ హాకీకి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిన క్రీడా మణిరత్నం ధ్యాన్‌చంద్ ఒలంపిక్ క్రీడలలో మూడు సార్లు బంగారు పథకాన్ని సాధించి ఎంతో మంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గార్లపాటి శ్యామలాదేవిని ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందా సైదులురావుగౌతమ్, వద్యా సునీత, కొరేపాక చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అకుల సైదయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 29:



హాలియా మున్సిపాలిటీ 12వ వార్డుకి చెందిన బీజేపీ నాయకులు అకుల నరేష్ నాన్న అకుల సైదయ్య మృతి చెందడంతో హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి మంగళవారం మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట ఎడ్ల సోమయ్య, కొత్త నాగరాజు, నకిరేకంటి సైదులుమాదిగ, రాజు, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# ముష్టికుంట్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ



ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 29

మండలంలోని ముష్టికుంట్ల వ్యవసాయ పరపతి సంఘం ఎన్నికల షెడ్యూల్ మంగళవారం జారీ అయింది. ఈనెల 31న నామినేషన్ల స్వీకరణ మరియు పరిశీలన అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు ఎన్నికల నిర్వహణ, 6 గంటలకు ఎన్నికల ఫలితాలు లెక్కింపు ఉంటుందని ఎన్నికల నిర్వహణాధికారి ఎ. నాగేశ్వరరావు తెలిపారు. ముష్టికుంట్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో సభ్యులు తమ ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాను వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

# శాంతి నిలయంలో పుట్టిన రోజు వేడుకలు



ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 29

కాంగ్రెస్ శాసన సభా పక్షనేత మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కల తనయుడు మల్లు సూర్య విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు మంగళవారం శాంతి నిలయంలో జరిగాయి. ఆశ్రమ నిర్వాహకులు సూర్యకు ఆశీస్సులు అందజేశారు. నిలయంలోని మానసిక వికలాంగ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మండల ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, ఎస్టీ మండల కోఆర్డినేటర్ డి.వేలాద్రి, యువజన నాయకులు ఏసుపోగు హేమును, షరీఫ్ పాల్గొన్నారు.

# మాటువేసి వ్యక్తిపై దాడి - బార్‌షాప్‌లో కొట్లాట



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 29 - (ప్రభాతవార్త):

కొత్తగూడెంలో ఆకతాయిల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. ఒకవైపు పోలీసులు తమ లాఠీకి పని చెప్పున్నప్పటికీ ఆకతాయిలు, రౌడీషీటర్లలో ఎలాంటి భయం కనపడటం లేదని చెప్పవచ్చు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ వద్ద ఉన్న నవీన్‌బార్‌లో మద్యం సేవిస్తున్న ఒక వ్యక్తిని కొంతమంది ఆకతాయిలు అక్కడికి చేరుకొని ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దాడికి పాల్పడ్డ వారు ఎవరూ బార్‌లో మద్యం సేవించలేదు. టార్గెట్‌గా ఎంచుకున్న వ్యక్తి ఆ బార్‌లో ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న వారు అక్కడికి చేరుకొని సదరు వ్యక్తిపై ఇష్టానుసారంగా దాడికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న నవీన్‌బార్‌లో ఈ ఘటన జరగడం, పోలీసులు వస్తారన్న భయం కూడా లేకుండా దాడికి పాల్పడటంతో పట్టణ ప్రజలు మరింత భయాందోళన చెందుతున్నారు.




## త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## క్రీడాదినోత్సవం సందర్భంగా ఎస్సైకి సన్మానం

*పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్ కిన్నెరసానిలో మంగళవారం క్రీడా దినోత్సవం జరిగింది. పాల్వంచ రూరల్ ఎస్సై కార్తీక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. క్రీడా పోటీలను ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై కార్తీక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చందు, డాక్టర్ వీరు నాయక్, ఉపాధ్యాయులు శంకర్, వెంకటేశ్వర్లు, రాంబాబు, నాగరాజు, వీరన్న పాల్గొన్నారు.

## రుణమాఫీ పైకాన్ని రైతులకు వెంటనే మంజూరు చేయాలి : కొత్వాల

*పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*

ప్రభుత్వం లక్ష లోపు రుణాలున్న రైతులకు రుణమాఫీ ప్రకటించిందని, మాఫీ అయిన రైతులకు అర్హులైన వారికి వెంటనే తిరిగి రుణాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఖమ్మంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంను, బ్యాంకు అధికారులను కొత్వాల కలిశారు. అనంతరం కూరాకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో అట్లూరి వీరబాబు, డాక్టర్ ఓఎస్డీ కే.వెంకటేశ్వరరావు, పాల్వంచ సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను సన్మానించిన ఆలయాలు ఈవోలు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ప్రియాంకను గణేష్ టెంపుల్, భద్రాచలం రామాలయం ఈవోలు ఘనంగా సన్మానించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పూలమాల వేశారు. అమ్మవారి, స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందించారు. ఆలయ అర్చక స్వాములు ఆశీర్వచనం చేశారు.

## 11వ వేతన ఒప్పందం 23 నెలల ఏరియార్స్‌ను వెంటనే చెల్లించాలి

*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో జనరల్ మేనేజర్లకు మెమోరాండం సమర్పించారు. ఇందులో భాగంగా కొత్తగూడెంలో డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం పర్సనల్ హనుమంతరావుల ద్వారా సీఎండీకి మెమోరాండం ఇస్తూ ఏబీకేఎంఎస్ బీఎంఎస్, జేబీసీసీఐ మెంబర్, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యులు మాధవ్‌నాయక్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికులకు 11వ వేతన ఒప్పందం జూన్ నెల 2023 నుంచి అమలులోకి వచ్చిన విషయం విధితమేని అన్నారు. ఈ ఒప్పందం 1.7.2021 నుంచి అమలు జరగాలని, 23 నెలల ఏరియర్స్ ఒకేసారి చెల్లించడంలో ఈ ఒప్పందం 20.5.2023 నాడు సంతకం చేసినప్పుడు యాజమాన్యం ఒప్పుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, ప్రభాకర్‌రావు, కృష్ణరెడ్డి, ఊట్ల గణేష్, బి.రాంసింగ్, కాసర్ల మోహన్, మన్యంపల్లి మోహన్, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్లుగా నమోదు కావాలి

*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*

స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదుకై అవగాహన కలిగి ఉండాలని ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్లు సాయికృష్ణ, కిరణ్‌కుమార్‌లు అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ప్రకాశం క్రీడా మైదానంలో వివిధ రకాల క్రీడల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. 1.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు అందరూ ఓటరుగా నమోదు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్, ప్రకాశం స్టేడియం కోచ్‌లు మల్లికార్జున్, సుష్మ, మానస పాల్గొన్నారు.




## రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భద్రాచల పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వివిధ ప్రాంతాలకు చెందిన భద్రమ్మ, చంద్రమ్మ అనే పేషంట్లకు రక్తం తక్కువ ఉండడంతో ఏ పాజిటివ్ రక్తం రెండు యూనిట్లు, బీ పాజిటివ్ రక్తం ఒక యూనిట్ అవసరం ఉండగా రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ బాధ్యులు ఏఐఎస్ఎఫ్ నాయకులు మారెడ్డి గణేష్‌ను సంప్రదించారు. దీంతో స్పందించిన గణేష్ క్లబ్ సభ్యులైన గుండాలకు చెందిన రాం ప్రసాద్, భద్రాచలం సుభాష్‌నగర్ కాలనీకి చెందిన సాయి, అక్షయ్‌తో హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు ఇప్పించడం జరిగింది. అత్యవసర సమయంలో రక్త దానం చేసిన సాయి, రాంప్రసాద్, అక్షయ్‌లకు రావులపల్లి బ్లడ్ డొనర్స్ క్లబ్ తరుపున, సీపీఐ పట్టణ సమితి తరపున్ ధన్యవాదాలు తెలిపారు.

## దళిత బంధు పథకం పారదర్శకంగా అమలు చేయాలి

### -బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్

*చర్ల ప్రభాతవార్త:*



గత కొన్ని రోజులుగా పంచాయతీల పరిధిలో కార్యదర్శుల ఆధ్వర్యంలో దళిత బంధు పథకం యొక్క దరఖాస్తులను పరిశీలన చేస్తున్న నేపథ్యంలో పారదర్శకంగా దరఖాస్తులను పరిశీలించాలని, అర్హత కలిగిన వారినే లబ్ధిదారులగా ఎంపిక చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ ప్రభుత్వ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సీలు కాని వారు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నట్లు, తహసిల్దారు కార్యాలయానికి సైతం కుల ధృవీకరణ పత్రాల కొరకు దరఖాస్తు చేసుకుంటున్నట్లు తెలిసిందని, అటువంటి తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తే పెద్ద ఎత్తున నిరసన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఎస్సీలు కానీ ఈ ప్రాంతంలో ఎస్సీ విభాగంలో లేని అరె మాల అనే కుల ధృవీకరణ పత్రాలు గతంలో దళిత ఉద్యమాల ద్వారా ఆగినప్పటికీ కొందు అవినీతి అధికారుల ద్వారా అవి గుట్టు చప్పుడు కాకుండా మళ్లీ జారీ అవుతున్నాయని సమాచారం అందుతోందని, అలాంటి సర్టిఫికెట్‌లు జారీ చేసిన, దళిత బంధు పథఖంలో వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసిన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయండి: యుఎస్‌పిసి

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) సెప్టెంబర్ 1వ తేదీన ఇందిరా పార్క్ హైదరాబాద్ వద్ద తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని యుఎస్‌పిసి నాయకులు కోరారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల భద్రాచలంలో జరుగుతున్న ఉన్నత శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా మన హక్కులను రాయితీలను, సౌకర్యాలను, సౌలభ్యాలను కాలరాస్తూ మన ఆర్థిక బిల్లుల చెల్లింపులపై అప్రకటిక ఆంక్షలు విధిస్తూ మనలను ఆర్థికంగా కుంగ దీస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను సవరించుకొని విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి ఉపాధ్యాయులకు సంఘాలకు వివిధ సందర్భాలలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు సంఘాలకు అతీతంగా మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మురళీమోహన్, ఏటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.జయబాబు, యుఎస్‌పిసి రాష్ట్ర, జిల్లా నాయకులు ఎం.రామాచారి, పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:* మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపనలు చేశారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజలు చేశారు. 1వ వార్డు బూడిదగడ్డలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం 3వ వార్డు గౌతమ్‌నగర్, పాత కొత్తగూడెలో పలు అభివృద్ధి పనులకు, 5వ వార్డు గంగాహుస్సేన్ బస్తీ, ప్యూన్ బస్తీలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. మరలా అధికారంలోకి వచ్చేది తామేనని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని అన్నారు.



ఈ కార్యక్రమంలో చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ రఘు, కౌన్సిలర్లు అంబుల వేణు, సుజాత, బోయిన విజయకుమార్, కౌడగాని పరమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేసి వారి సమస్యలు పరిష్కరించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బస్టాండ్ సేఎంటర్‌లో ఏఎన్‌ఎంలు చేస్తున్న 15వ రోజు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. 23 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయకుండా కొత్తగా వచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, మాలోత్ వీరు నాయక్, అల్లకొండ శరత్, తాటిపాముల హరికృష్ణ, సందేల సందీప్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను మభ్యపెట్టింది

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను మభ్యపెట్టిందని తెలంగాణ రాష్ట్రంలో రెండు భూభాగాలు ఉన్న సంగతి తెలిసినా ఏజెన్సీ సగం జరుగుతుందని తెలిసినా భూభాగంలో ఎస్సీ కులాలకు అన్యాయం జరుగుతుందని తెలిసినా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడకుండా ఎస్సీ కులాల రిజర్వేషన్‌పై డిక్లరేషన్ ప్రకటించడాన్ని తాము ఖండిస్తున్నామని షెడ్యూల్డ్ కులాల పోరాట సమితి నాయకులు అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో స్థానికంగా నివసిస్తున్న ఎస్సీ కులాలకు స్థానిక రిజర్వేషన్లు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆరోపించారు. ఏజీఎన్సలోని ఎస్సీ కులాలు కోల్పోయిన రిజర్వేషన్లు తిరిగి అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో గోర్ల మోహన్‌రావు, కాకెల్లి సైమన్, ఎనగంటి కృపాకర్, వై.సత్యనారాయణ, శంకర్, కత్తి బాలకృష్ణ, మురిపిటి వెంకటేశ్వర్లు, కందే రాములు, బొమ్మెర యాకోబు పాల్గొన్నారు.



## న్యాయవాది శశిధర్ మృతికి బార్ సంతాపం

*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ న్యాయవాది అనుమకొండ శశిధర్ మంగళవారం మృతి చెందారు. సంతాపంగా ఒక్కరోజు విధులకు గైర్హాజరు కావాలని బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన లైబ్రరీ హాల్‌లో సంతాప సభ నిర్వహించారు. అనంతరం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, లైబ్రరీ కార్యదర్శి యాసా యుగంధర్, తోట మల్లేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో పిట్టల రామారావు, పురుషోత్తంరావు, నాగిరెడ్డి, జీవీకే మనోహర్‌రావు, జీవీ హరిప్రసాద్, రాజేశ్వర్‌రావు, జీకే అన్నపూర్ణ, పుల్లయ్య, రామారావు, సింగు ఉపేందర్, అరికాల రవికుమార్, ఉప్పు అరుణ్, బండ్ల రాజశేఖర్, అంబటి రమేష్‌లు పాల్గొన్నారు.

## దుర్గయ్యకు అవార్డు

*పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



హైదరాబాద్ దిల్సుఖ్‌నగర్ బాబు జగ్జీవన్‌రాం ఆడిటోరియంలో జరిగిన మూడవ యూనివర్సిటీ అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా సమాజంలో జరుగుతున్నటువంటి కార్యక్రమాలను చురుగానగ పాల్గొన్నందుకు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యుడు, కేటీపీఎస్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మిడియం దుర్గయ్యకు రాష్ట్ర మొదటి అవార్డు బహుమతి ప్రకటించారు. ఈ మేరకు ఆయన అవార్డును అందుకున్నారు. రాష్ట్ర నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ మంగళపల్లి హుస్సేన్ చేతుల మీదుగా అవార్డును తీసుకోవడం తనకు చాలా సంతోసంగా ఉందని అన్నారు.

## చైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

*పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:* పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో లెజెండర్ హాకీ ప్లేయర్ ధ్యాన్‌చంద్ సింగ్ జన్మదినాన్ని నిర్వహించారు. హాకీ ప్లేయర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, శిరీష, పీఈటీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.




## నవోదయలో సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన టీచర్లు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



గత ఏడాది నవోదయ అర్హత పరీక్షలో జిల్లాకు చెందిన రామవరంలో ఉన్న స్వర్ణభారతి స్కూల్‌లో చదువుతున్ను బి.కౌశిక సీటు సాధించింది. సుమారు 4 వేల మంది పరీక్ష రాయగా బాలిక విభాగంలో ఉన్న ఒక్క సీటు కోసం పోటీ పడగా స్వర్ణభారతి ఉన్నత పాఠశాల విద్యార్థిని అర్హత సంపాదించిన సందర్భంగా స్వర్ణభారతి ఉన్నత పాఠశాల యాజమాన్యం తరపున కరస్పాండెంట్ శైలజ, ఉపాధ్యాయులు అభినందించారు.

## మహిళా కాలేజీలో తెలుగుభాషా దినోత్సవం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగురాంమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ చింతా శారద ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొద్ది మంది పండితులకే పరిమితమైన చదువును సాహిత్య సృష్టి, సృజనాత్మక శక్తి ఉన్న ప్రతీ ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చిన మహనీయుడు గిడుగు రాంమూర్తి అని అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగారం గ్రామంలో హెల్త్ క్యాంపు

*చంద్రుగొండ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:* మండలంలోని తుంగారం గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంపును నిర్వహించారు. యాంటీ లార్వా ఇంటింటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రత గురించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి తగు సూచనలు ఇచ్చారు. గ్రామంలో ఎటువంటి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు లేవని గుర్తించారు. పొలం పనులకు వెళ్లి నీరసం వల్ల ఒళ్లు నొప్పులు, జ్వరాలు వచ్చినవి అని నిర్ధారించారు. ఆర్ఎంపీలు పరిధికి మించి వైద్యం చేయవద్దని అన్నారు. మొత్తం 40 మందిని పరీక్షించగా 8 మందికి జ్వర పీడితులు ఉన్నారు.



## దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్లకు వచ్చేనెల 4వ తేదీ వరకు గడువు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరదానికి దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్లకు సెప్టెంబర్ 4వ తేదీ వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ హావీలా ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. గ్రూపుల వారీగా బీఏ ఇంగ్లీష్ మీడియంలో 37, తెలుగు మీడియంలో 27, బీకాం కంప్యూటర్‌లో 66, బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో 53, బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 55 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఇదే చివరి అవకాశం అని, డిగ్రీలో ప్రవేశాల కోసం అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 9948175600 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాప్రదర్శన ధర్నా



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:** 1970కి పూర్వం డాక్యుమెంట్స్ ఉంటేనే గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేస్తామని అనడం సరైంది కాదని, షరతులు లేకుండా ఖాళీ స్థలాలు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి మంజూరు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో గృహలక్ష్మి కొరకు 949 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 50 మందిని మాత్రమే గృహలక్ష్మికి ఎంపిక చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నత్త నడకన నడుస్తున్నాయని, నేటికి నిర్మాణాలు పూర్తి కాలేదని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీసీ బంధు, దళిత బంధు పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రజా ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్యకి అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, ఆ కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, యు.జ్యోతి, జి.లక్ష్మీకాంత్, జీనవజ్యోతి, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన ఉన్నత శిక్షణ కార్యక్రమం



### - పరిశీలించిన డీఈవో సోమశేఖరశర్మ

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** జిల్లాలో నేటి నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు నాలుగు విడతలుగా జరుగుతున్న ఉన్నత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలోని ఎనిమిది వేరువేరు కేంద్రాల్లో ప్రారంభమయ్యాయి. భద్రాచలంలో తెలుగు, ఇల్లెందులో హిందీ, కొత్తగూడెంలో ఆంగ్లం, మణుగూరు గణితం, పాల్వంచలో సైన్స్, బయాలజీ, సుజాతనగర్‌లో సోషల్ సబ్జెక్టులకు మొదటి విడత శిక్షణ నిర్వహిసునతన్నారు. ఈ శిక్షణ ఒకటవ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగుతుందని, ఈ శిక్షణకు 377 మంది ఉపాధ్యాయులు హాజరుకావాల్సి ఉండగా 370 మంది మాత్రమే హాజరయ్యారు. ఇల్లెందు జరుగుతున్న శిక్షణను డీఈవో సోమశేఖరశర్మ పరిశీలించి పలు సూచనలు చేశారు. పాల్వంచలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ పరిశీలించారు.


## నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా ప్రకాశం స్టేడియంలో ఛలో మైదాన్



### - పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంటేశ్వరరావు



**కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఛలోమైదాన్ అంశంగా ఆటలపోటీలు, ఆటలపై అవగాహన కల్పించారు. ప్రకాశం స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ రోజు విధిగా మైదానానికి వెళ్లి వ్యాయామం చేయాలని, దానివల్ల మానసిక ఉల్లాసం వస్తుందని, అది క్రీడల ద్వారా మాత్రమే లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వంద, 400 మీటర్ల పరుగుపందెం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, అదనపు కలెక్టర్ రాంబాబు, ఇంటర్మీడియట్ అధికారి సులోచన, తహసీల్దార్ పుల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి పురంధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.




## ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫన భద్రాద్రి కొత్తగూడెం సభ్యులు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందించారు. స్థానికంగా ఇండోర్ స్టేడియం లేకపోవడం వల్ల ఖమ్మం, సత్తుపల్లి, వైరా, కల్లూరు, మణుగూరు, భద్రాచలం, టేకులపల్లికి వెళ్లి అక్కడ ఉన్న ఇండోర్ స్టేడియంలో ప్రాక్టీస్ చేయాల్సి వస్తోందని, స్థానికంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వేణుగోపాల్, ధరావత్ రమేష్, దాసరి శ్రీనివాస్, శ్రీహరి, తాటి హాసన్, దాచి భాగ్యరాజు, ఎల్లండి రాము, బోస్, తారాసింగ్‌లు పాల్గొన్నారు.



## భద్రాద్రి శ్రీరాముడి వద్దకు బీఆర్ఎస్ నాయకుల పాదయాత్ర

### మణుగూరులో పాదయాత్ర ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుల గెలుపు కోరుతూ మంగళవారం మణుగూరు నుండి భద్రాచలం శ్రీరాములోరి ఆశీస్సుల కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకుల పాదయాత్రను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రారంభించి మాట్లాడారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడో సారి కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలిచి అధికారం చేపట్టాలని పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు విజయం సాధించాలని పాదయాత్ర నిర్వహించడం అభినందనీయం అన్నారు. పినపాక గడ్డపై గులాబి జెండా ఎగరడం ఖాయం అన్నారు. భద్రాచలం శ్రీరామచంద్రస్వామి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తొలుత ఈ పాదయాత్ర ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా వారితో మణుగూరు ప్రభుత్వ ఏరియా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వరకు నడిచారు. ఈ పాదయాత్రను మణుగూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేర్పుల సురేష్, గంగారపు రమేష్, యాకయ్య, బేతమల్ల సుందర్, యాట సుధాకర్, వేర్పుల జీవన్, జార విష్ణు, దామల్ల దయాకర్‌లు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం రెగ్యులర్ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి

**భద్రాచలం, ప్రభాతవార్త :**





భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానం రెగ్యులర్ కార్య నిర్వహణాధికారి(ఈవో)గా ఎల్. రమాదేవి మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఈమె భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ అధికారిణిగా బాధ్యతలు నిర్వహిస్తూ కార్య నిర్వహణాధికారిగా అదనపు బాధ్యలు నిర్వర్తించగా మంగళవారం రెగ్యులర్ ఈవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనం అందజేసి శాలువాతో సత్కరించారు. దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారులు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, ఈవో సీసీ అనిల్‌కుమార్, సిబ్బంది కత్తి శ్రీనివాస్, సాయిబాబాలు శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటోను బహూకరించారు. అనంతరం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలను కలెక్టరేట్ కార్యాలయంలో ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి పూలకుండీను బహూకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక ఆలా శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్నేరు వరద బాధితులకు గృహ వినియోగ వస్తువులను పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: మున్నేరు వరద బాధితులకు ఐటీసీ వారి సహకారంతో గృహ వినియోగ వస్తువుల పంపిణీ కార్యక్రమంలో బాధితులకు వస్తువులు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. మునుపెన్నడూ చూడని వరదలు మనం చూశామని, రాత్రికి రాత్రి వరద తీవ్రత ప్రమాద స్థాయికి చేరుకుందని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఒక్క ప్రాణ నష్టం జరగలేదని, పాలేరు నియోజకవర్గంలో దురదృష్టవ శాత్తు అతని స్వయంకృతాపరాదం వల్లే ఒక ప్రాణం కోల్పోయామని అన్నారు. వరద ముంపులో చిక్కుకున్న వారికి బోట్ల ద్వారా కాపాడాలని కష్టపడినా ఫలితం లేకపోవడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి హుటాహుటిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని ఖమ్మంకు తీసుకొచ్చి నిర్విరామంగా కృషి చేసి అర్ధరాత్రి 3 గంటల వరకు శ్రమించి ప్రతి ఒక్కరిని కాపాడడం జరిగిందని, ఆకరికి కోళ్ళు, పెంపుడు కుక్కలను కూడా సురక్షితంగా కాపాడామని అన్నారు. ముంపు బాధిత కుటుంబాలకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని, అనంతరం జరిగిన క్యాబినెట్ సమావేశంలో మున్నేరు సమస్యను వివరించగా కేసీఆర్ రూ.150 కోట్లు మంజూరు చేశారన్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని ముంపు బాధితులకు ఇక ఇబ్బందులు రావని, మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సీసీ రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం వేగంగా ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని, అతి త్వరలో ఆయా పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామన్నారు. శాశ్వత పరిష్కారం కోసం రూ.777 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, మారో మూడు చెక్ డ్యాంలు అన్నారు. రూ.30 కోట్లతో పద్మావతి నగర్ రంగనాయకుల గుట్ట, ప్రకాష్ నగర్ చెక్ డ్యాం వద్ద మొత్తం మూడు చెక్ డ్యాంలు నిర్మాణం చేపట్టడానికి కేసీఆర్ మంజూరు చేశారు. మున్నేరుపై బ్రిటీష్ కాలం నాటి బ్రిడ్జి పక్కనే మారో నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.180 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. పేదల పరిస్థితి వివరించగా తక్షణమే స్పందించి ఐటీసీ కంపెనీ సీఈఓ కులకర్ణికి ధన్యవాదాలు తెలిపారు. వరద ముంపు బాధితుల కోసం రూ.కోటితో గృహ వినియోగ వస్తువులు అందజేశారన్నారు. దీనితో పాటు మున్నేరు ముంపు బాధితులకు రూ.1.50కోట్ల పంపిణీకి ఏర్పాటు చేసామని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని ముంపు బాధితుల



మరింత ఆదుకోవాలనే సంకల్పంతో బండి పార్థసారధిని సహకారం కోరగా అడిగిన వెంటనే రూ.కోటి, నాకోడలు అపర్ణ తన తాత కంపెనీ నుండి రూ.50 లక్షలు మొత్తం రూ.1.50 కోట్లను జిల్లా కలెక్టర్ అకౌంట్‌కు నగదును బదలాయించారన్నారు. ఆయా నగదును వరద ముంపులో గృహాలు దెబ్బతిన్న వారికి నగదు రూపంలో చెక్కులు అందజేస్తామన్నారు. అనంతరం బాధితులకు వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్‌డిఓ గణేష్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మాటేటి లక్ష్మీ నాగేశ్వరావు, కన్నం వైష్ణవి ప్రసన్న, తోట గోవిందమ్మ రామారావు, దండా జ్యోతి రెడ్డి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్‌జేసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## మహిళా కార్పొరేటర్ వ్యవహార శైలి అభ్యంతరకరం

**-సమస్య ఉంటే నన్ను అడగాలి లేదా మంత్రిని అడగాలి**

**-కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేయటం తగదు**

**-నగర మేయర్ నీరజ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రహదారి నిర్మాణ విషయంలో కాంగ్రెస్ మహిళా కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల వ్యవహారశైలి సిగ్గుచేటుగా ఉందని నగర మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సుడా మిగులు నిధులతో 54వ డివిజన్‌లోని వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ సమీపంలో రహదారి నిర్మిస్తుంటే రహదారి పొడవు తక్కువగా ఉందని భర్తతో కలిసి రాత్రివేళ ధర్నా నిర్వహించడం, మంగళవారం కాంగ్రెస్ నేతలతో కలిసి నగర పాలకసంస్థ కార్యాలయం వద్ద ఆందోళన చేయడం ఆమె స్వార్థరాజకీయాలకు అద్దం పడుతుందన్నారు. ఒక మహిళా కార్పొరేటర్‌గా ఉండి, నగర పాలకసంస్థ కార్యాలయం గేట్ ఎక్కేందుకు ప్రయత్నించి, అడ్డుకున్న దళిత సీఐ చేయిని కొరకటం తీవ్ర అభ్యంతర కరమన్నారు. వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ సమీపంలో రవాణా సౌకర్యం కోసం నిర్మిస్తున్న రహదారిని 4 మీటర్ల మేరకు నిర్మించాలని కోరుతూ కాంగ్రెస్ మహిళా కార్పొరేటర్ ధర్నా పేరుతో రచ్చ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆమె తన డివిజన్‌లో అభివృద్ధిని మరిచి, దౌర్జన్యాలకు దిగుతున్నదని మేయర్ నీరజ ఆరోపించారు. ఏమైనా సమస్య ఉంటే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు, తనకు చెపితే సమస్య పరిష్కరిస్తామని, అంతేకాని కావాలని దౌర్జన్యాలకు దిగితే సమించేది లేదని హెచ్చరించారు. నగరంలోని అన్ని డివిజన్‌లలో సమానంగా నిధులు ఇచ్చి, అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే 300 రహదారులు నిర్మించామని, మరో 150 రహదారులు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేశామన్నారు. చిన్న విషయంపై కాంగ్రెస్ మహిళా కార్పొరేటర్ ధర్నాకు కాంగ్రెస్ నాయకులు మద్దతు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. వారికి వేరే పనిలేదని మేయర్ దుయ్యబట్టారు. కార్పొరేటర్లు తమ డివిజన్‌లో అభివృద్ధి కోసం పనిచేయాలని, దౌర్జన్యాలతో ఎంతోకాలం ఉండలేరని, దీనివల్ల ప్రజల మద్దతు కోల్పోతారని హితవు పలికారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు రుద్రగాని శ్రీదేవి, పాలెపు విజయ, బిక్కసాని ప్రశాంతలక్ష్మి, షేక్ మక్బూల్, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

**-ఇటువంటి నీచ రాజకీయాలు చూడలేదు**

కాంగ్రెస్ మహిళా కార్పొరేటర్ చేసిన నీచరాజకీయాలను తాము ఎప్పుడు చూడలేదని మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి పేర్కొన్నారు. మంగళవారం వీడీఓస్ కాలనీలోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాము టీడీపీలో ఉండి, ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నప్పుడు నిధుల కోసం కాంగ్రెస్‌కు చెందిన మంత్రులు సంభాని చంద్రశేఖర్, రాంరెడ్డి వెంకటరెడ్డిని కలిసేవాళ్లామని, ఎప్పుడూ ధర్నాల పేరుతో దిగజారుడు రాజకీయాలకు దిగలేదన్నారు. కాంగ్రెస్ మహిళా కార్పొరేటర్ తన డివిజన్ అభివృద్ధి గురించి పట్టించుకోకున్నా మాజీ కార్పొరేటర్‌గా తాను మంత్రి పువ్వాడ వద్దకు వెళ్లి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించేలా చేశానన్నారు. మహిళా కార్పొరేటర్ తన ప్రవర్తన మార్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు పిల్లి శేఖర్‌బాబు, ఎలినేని వెంకటరమణ, వంగవీటి శ్రీనివాస్, ఉద్యమనాయకులు మన్నేపల్లి వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు పువ్వాళ్ల నాగేశ్వరరావు, నరేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్ట్ అప్రజాస్వామికం..!

**-ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం 54వ డివిజన్‌లో వేస్తున్న 3.75 మీటర్ల రోడ్డును వెడల్పు పెంచి సుమారు 5 మీటర్ల వెడల్పు వరకు పెంచాలని న్యాయమైన డిమాండ్‌తో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తే పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఇది అప్రజాస్వామికమని



ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ మండిపడ్డారు. టీడీపీ కార్యాలయం సమీపంలో వేస్తున్న ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ, రైతు మార్కెట్, ఇతర ప్రభుత్వ అధికారుల కార్యాలయాలు ఉంటాయని, ఈ నేపథ్యంలో వారు ప్రస్తుతం వేస్తున్న 3.75 మీటర్ల వెడల్పు రోడ్డు సరిపోదని రద్దీకనుగుణంగా 5 మీటర్ల వెడల్పు గల రోడ్డును ఖచ్చితంగా వేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని సీటీసీ కార్యాలయానికి తరలించారు. అరెస్ట్ అయిన నేతలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, సర్పంచ్ గోనె భుజంగ రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. కాగా ధర్నా చేసిన వారిలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కార్పొరేటర్‌లు మలీదు వెంకటేశ్వర్లు, లాకావత్ సైదులు, మిక్కిలినేని నరేందర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొంగర జ్యోతిర్మయి, రాష్ట్ర మైనార్టీ నాయకులు రబ్బానీ, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్, ఐఎన్‌టియూసీ నగర అధ్యక్ష, కార్యదర్శులు నరాల నరేష్ మోహన్ నాయుడు, నల్లమల సత్యం బాబు, సయ్యద్ గౌస్, ముజాహిద్, అబ్దుల్ అహద్, వీరయ్య గౌడ్, రంజాన్, విప్లవ్ కుమార్ పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు



ఖమ్మం, ఆగస్టు 29, ప్రభాతవార్త : స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో హాకీ మాంత్రికుడు భారతీయ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్‌ను డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు జెండా ఊపి విద్యార్థుల కేరింతలు, ఉత్సాహాల నడుమ వివిధ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. మెదడుకు ధ్యానం ఎంత అవసరమో శరీరానికి క్రీడలు అంత అవసరం అన్నారు. భారతదేశానికి విజయాలను, బంగారు పతకాలను అందించి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసి ఎంతో మందికి స్ఫూర్తిని అందించారన్నారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ.... విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను కనబరచాలంటూ ప్రతిరోజు ఆటలు ఆడటం వలన రక్తప్రసరణ జరిగి శారీరకంగా ఎముకలు కండరాలు బలంగా తయారై ఆరోగ్యమైన జీవితాన్ని పొందుతారని పేర్కొన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడలలో తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను అందించి వారిని ప్రోత్సహించారు.

## త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 29, ప్రభాతవార్త : భారత మేటి హాకీ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి త్రివేణి పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.... విద్యార్థిని, విద్యార్థులు చదువుల్లోనే గాక క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిదుద్దతమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తాఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వ్యాయామ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 29 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు పొలెబోయిన అనిల్‌కుమార్, జనార్ధన్, వీరన్న, కోడి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన ఆశ వర్కర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 29 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

*అశ్వాపురం,ఆగష్టు29,ప్రభాతవార్త.*

వచ్చే ఎన్నికలలో సీఎం కేసీఆర్,ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మణుగూరు క్యాంపు కార్యాలయం నుండి వేర్పుల సురేష్,జీవన్,గంగారపు రమేష్,యాకయ్య,నాగెల్లి గోపి,యాట సుధాకర్,బేతమల్ల సుందర్,గారా విష్ణు,దామర్ల దయాకర్ చేపట్టిన పాదయాత్రకు జగ్గారంవద్ద మండల బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికి,వారితోపాటు అశ్వాపురంలోని గౌతమీనగర్ గేటువరకు పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్,నెల్లిపాకబంజర సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ,గడకారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక చర్యలు చట్టరీత్యా నేరం

### -సర్కికిల్ ఇన్‌స్పెక్టర్ కె.శివప్రసాద్

*పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 29 :*



అసాంఘిక చర్యలు చేపట్టడం చట్టరీత్య నేరం అని ఈ.బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శివప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామం ఎర్రకుంట గ్రామంలో స్థానిక ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగుల్‌మీరా ఖాన్ గ్రామస్తులతో మంగళవారం ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసాంఘిక శక్తులకు, సంఘవిద్రోమ శక్తులకు ఏ ఒక్కరు సహకరించరాదని అన్నారు. అదేవిధంగా అనుమాన్పాద వ్యక్తులు తారసపడినట్లయితే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. నిషేదిత నాటా సార తయారు చేయడం, అమ్మడం చట్టరీత్య నేరం అని అన్నారు. మద్యపానం సేవించడం వల్ల కుటుంబ ఆర్ధిక వ్యవస్థ చిన్నాభిన్నయ్యే ప్రమాదం ఉందని మద్యపానంకు అందరూ దూరంగా ఉండాలని అన్నారు. అదేవిశంగా గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి-గడప గడపకు కాంగ్రెస్

### -మండలంలో విస్తృతంగా పర్యటించిన బట్టా విజయ్‌గాంధీ

*అశ్వాపురం,ఆగష్టు29,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరేషన్,ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ వివరిస్తూ మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య నేతృత్వంలో బూర్గంపాడు మాజీ జెడ్‌పీటీసీ బట్టా విజయ్‌గాంధీ మండలంలో విస్తృతంగా పర్యటించారు.మిట్టగూడెం పంచాయతీ ప్రజలకు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను వివరిస్తూ,పార్టీ డిక్లరేషన్ ప్రతులను పంచిపెట్టారు. ఈ కార ్యక్రమంలో పార్టీ నాయకులు జిమ్మా జంపయ్య, సతీష్, అజయ్, జంపన్న, రాకేష్, రాము, నవీన్, సందీప్, సాయిభార్గవ్, ఆదినారాయణ,విజయ్‌గాంధీ యువసేనసభ్యులు కాకా సర్వేష్,సెర్పా తిరుపతి,షకీల్,ముర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు ఆర్ధిక సహాయం

*పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 29 :*

మండల పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామానికి చెందిన దొడ్డ మౌనిక ఏడు నెలల గర్భిణీ ఆనారోగ్యానికి గురై వైద్య ఖర్చులకు లేక ఆర్ధికంగా ఇబ్బంది పడుతుండగా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దాట్ల సుభద్రాదేవి వాసుబాబు ప్రభుత్వ విప్ రేగా ఆదేశాల మేరకు మంగళవారం బాధిత మహిళ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇనుకుర్తి నాగలక్ష్మీ, వార్డు సభ్యులు సతీష్, గంగరాజు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తొండపు నరేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనూష, పార్టీ సీనియర్ నాయకులు బత్తుల చిన్నలక్ష్మీనారాయణ, బూర్గంపాడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెల్లం సాంబశివరావు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ధర్మాన్ని, హిందూ సమాజాన్ని రక్షించుకుందాం -వీహెచ్‌పీ



*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణంలోని త్రిశక్తి గాయత్రి మాత ఆలయ ప్రాంగణంలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక పురోహిత్ ఖమ్మం విభాగ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పండరినాథ్, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. హిందూ సమాజంలో అర్చకులు, పురోహితులు చాలా ప్రాముఖ్యత ఉన్న వారిని, అర్చక పురోహిత్‌లు హైఃందవా సోదరా సర్వే హిందూ పతితోభవేత్ అనే సిద్ధాంతం ఆధారంగా హిందూ సమాజాన్ని జాగృతి పరచి ధర్మ రక్షణలో పాల్గొనే విధంగా సమాజాన్ని మార్చి హిందూ ధర్మాన్ని, హిందూ సమాజాన్ని రక్షించుకునే విధంగా తయారు చెయ్యాలని అన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక పురోహిత్ ఖమ్మం విభాగ్ సహ ప్రముఖ్ కాకరాల శ్రీనివాస శర్మ, మందిర అర్చక పురోహిత్ ఖమ్మం విభాగ్ సహ ప్రముఖ్ భగవాన్ శర్మ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా సంఘటన కార్యదర్శి సిహెచ్.లక్ష్మయ్య, మందిర అర్చక పురోమిత్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రముఖ భాస్కరుని పవన్‌కుమార్ శర్మ, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గాదే తులసీదాస్, విశ్వహిందూ పరిషత్ భద్రాచలం ప్రఖండ అధ్యక్షులు తాటిపాముల తిరుపతిరావు, మందిర అర్చక పురోహిత్ భద్రాచలం ప్రముఖ్ సౌమిత్రి భార్గవాచార్యులు, జిల్లాలోని వివిధ మండలాల నుండి మండల, ప్రఖండ స్థాయి మందిర అర్చక ప్రముఖ్, సహ ప్రముఖ్‌లు పాల్గొన్నారు.

## అభివృద్ధితోనే నిధులు మంజూరు

*మహబూబాబాద్, ఆగస్టు29, ప్రభాతవార్త*



అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నప్పుడే ప్రభుత్వం నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో నీతి అయోగ్ కింద 500మండలాలు యాస్పిరేషన్ బ్లాక్ కింద ఎంపిక కాగా మహబూబాబాద్ జిల్లాలో గంగారం మండలాన్ని ఎంపికచేసినట్లు తెలిపారు. ఆ మండలంలో ప్రస్తుత పరిస్థితిని నమోదు చేయాలని సూచిస్తూ 5టీమ్‌లుగా ఏర్పడి ఆరోగ్యం క్రింద 7, వ్యవసాయం కింద 3, విద్యా కింద 11, ఐసిడిఎస్ కింద 7, మిగిలిన త్రాగునీరు, పారిశుధ్యం, సామాజిక అభివృద్ధి తదితర వసతుల కల్పనపై మొత్తంగా 39అంశాలు ఉన్నాయని సెప్టెంబర్ 1,2తేదీలలో ఎన్.ఐ.ఆర్.డి శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నందున ఆయాశాఖల అధికారులు అవగాహన పొంది అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాధాన్యత అంశాలను పరిగణలోకి తీసుకొని దృష్టిపెట్టి ఆయా అంశాలలో ప్రగతి సాధిస్తేనే నిధులు మంజూరు అవుతాయన్నారు. ప్రజలకు అవసరమైన కార్యక్రమాలలో శ్రద్ధచూపుతూ రోజువారి నివేదికలు సిద్ధంచేసుకుంటే సాధించిన ప్రగతి కనిపిస్తుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, సిడిపిఓ నీలోఫర్ అజ్మీ తదితరులు పాల్గొన్నారు.


## ద్యాన్‌చంద్ సేవలు చిరస్మణీయం



*మహబూబాబాద్ కల్చరల్, ఆగస్టు29, ప్రభాతవార్త*

హాకి మాంత్రికుడు ద్యాన్‌చంద్ క్రీడాలోకానికి చేసిన సేవలు చిరస్మీరణీయం అని మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బి.అజయ్ అన్నారు. మంగళవారం ద్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నీలం బ్రదర్స్ మైదానంలో కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ.. క్రీడాలోకానికి ద్యాన్‌చంద్ చేసిన సేవలకు గాను భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులను సన్మానించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం క్రీకారులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డిధర్మన్న, నీలం వెంకన్న, సూర్యప్రకాష్, కుమార్, వెంకన్న, చేపూరి వెంకన్న, పెరుగు కుమార్, నాగెల్లి శ్రావణ్‌చరిత్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, అనిర్వేశ్, ఈశ్వర్, మిన్ను, బాబి, జీవన్, చంద్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



*మఠంపల్లి ఆగస్ట్ 29 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలోమంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, పాల్గొన్నారు.

## బిజెపికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు29, ప్రభాతవార్త*

ఖమ్మంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు గోస బిజెపి భరోసా పేరుతో బహిరంగ సభ ఏర్పాటు చేయడం రైతులను మోసం చేయడానికి పెట్టిన సభ అని బిజెపి పార్టీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని కార్పోరేట్లకు అప్పగించడం కోసం చేయాల్సిన ప్రయత్నాలన్ని చేసిందని ఢిల్లీలో రైతుల పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా ప్రభుత్వం వెనక్కి దగ్గిందన్నారు. తిరిగి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నాలు చేస్తుందని దానికి వ్యతిరేకంగా విశాల ఐక్య పోరాటాలు నిర్మించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో రైతులు, కూలీలు, కార్మికులు కలసికట్టుగా తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉన్నతి శిక్షణ ప్రారంభం



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఉన్నతి శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కంకరబోర్డ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతి శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు తమతమ పాఠశాలలో విద్యార్థులకు చదువడం, రాయడం అనేటువంటి అభ్యసన సామర్థ్యాలను ప్రతి ఒక్కరు కూడా సాధించే విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పూల్‌చంద్, ప్రధానోపాధ్యాయులు మురళి, సుధాకర్, ఆర్‌పిలు ఆగుర్తి సురేష్, ప్రసాద్, హరీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 29 ప్రభాతవార్త*

సిఎం కెసిఆర్ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే ఓట్ల కోసం ప్రజలలోకి రావాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసానిజ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు హుజూర్‌నగర్‌లోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. 22 లక్షలకు పైగా ఇండ్లులేని బాధితులు ఉంటే కొన్ని కూడా నిర్మాణం చేయకుండానే పేద ప్రజలను మోసం చేశారని, ఇండ్ల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల నుండి రూ.6లక్షలు ఇస్తానన్న హామీని కూడా విస్మరించారన్నారు. గృహలక్ష్మి పథకం కూడా ప్రజలను మభ్యపెట్టే పథకమేనన్నారు. 2లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉంటే వాటిని భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రూ.లక్ష రైతు రుణమాఫీ చేస్తానన్న సిఎం కెసిఆర్ ఇంత వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోవడం విడ్డూరమన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలోని డివో నారాయణకు అందించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

*మోతె, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

మండలంలోని అప్పన్నగూడెం గ్రామ ఎంపీటీసీ తమ్ముడు కుమారుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో మంగళవారం కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు సంద్ర చిన్న మధుకర్ సంధ్యలను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.

## దోస్త్ స్పెషల్‌డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ, ఆగస్టు29, ప్రభాతవార్త*



ఇంటర్మీడియెట్ పాసైన విద్యార్థిని విద్యార్థులు మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఈనెల 28నుండి సెప్టెంబర్ 4వరకు కొనసాగిస్తున్నందున ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రేమలత తెలిపారు. మున్సిపాలిటి కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆమె మాట్లాడుతూ.. ఇంగ్లీషుమీడియంలో 42, బికాం కంప్యూటర్‌లో 37, బిఎస్సి బిజెడ్‌సిలో 43 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. దోస్త్ ద్వారా ఆన్‌లైన్ చేసుకొని విద్యార్థులు సీట్లు పొందాలని కోరారు. దోస్త్ ద్వారా ఆన్‌లైన్ చేసుకొని విద్యార్థులకు సీట్లు పొందే అర్హత లేదన్నారు.

## వర్సటైల్ స్కూల్‌లో బాషా దినోత్సవం



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త*

ప్రఖ్యాత తెలుగు కవి గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని వర్సటైల్ పాఠశాలలో తెలుగు బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి ఖలీద్ పాషా మాట్లాడుతూ.. ఈ రోజుల్లో ఇంగ్లీషు బాషా మోజులో పడి తెలుగు బాషను మర్చిపోవద్దని సూచించారు. రానున్న రోజుల్లో తెలుగుబాష అంతరించిపోయే ప్రమాదం ఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*మరిపెడ, ఆగస్టు29, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాదులు దరిచేరకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ చిత్తనూరి అనూషవెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత హెల్త్‌క్యాంపు నిర్వహించారు. భవననిర్మాణ కార్మికులు, కల్లుగీత కార్మికులు, వ్యవసాయ కూలీలకు డాక్టర్ ఉపేందర్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనం నివసించే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికినీరు నిలిచిన చోట ఆయిల్‌బాల్స్ గాని, బ్లీచింగ్ ఫౌడర్‌గాని చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుండి వీరన్న, ఉప్పలయ్య, రాంబాబు, విజయ్, గోపి, రమేష్, మధుసూదన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలకు సీటు కేటాయించక పోవడంపై ఖండన

దమ్మపేట, ఆగస్టు 29 (ప్రభాతవార్త):
మండలానికి చెందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు బిఆర్ఎస్ పార్టీ సీటు కేటాయించక పోవడాన్ని దమ్మపేట, మందలపల్లి చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఆరుగురికి టిక్కెట్లు ఇవ్వగా ప్రస్తుతం అందులో ఐదుగురికి ఇచ్చి తుమ్మల నాగేశ్వరావుకు టికెట్ ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):
బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కట్రం స్వామిదొర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరలా హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరావు, నారా రాకేష్, ఉదయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాదినోత్సవ వేడుక
### వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం





అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బిసి గురుకుల పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులకు ఆటలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. అదే విధంగా నేడు తెలుగుభాషా దినోత్సవం పురస్కరించి భాషా ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దూపకుంట్ల దుర్గారావు, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, కొఠారు చలపతిరావు, కంచర్ల రామారావు, పుల్లారావు, మోహన్‌రావు, బ్రహ్మారావు, పాఠశాల హెచ్ఎం మంజుల, పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన శివలింగాల తయారీ



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):
స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం పార్థివ శివలింగాల తయారీని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో దాదాపు 50 మంది మహిళలతో 3500ల శివలింగాలను తయారు చేశారు. సోమవారం 5500లు తయారు చేయగా రెండు రోజులకు గాను 9000 తయారు చేయడం జరిగిందని భక్తుల సహకరించి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## గండుగులపల్లి పాఠశాలను సందర్శించిన ఐటిడిఎ ఎపిఓ



దమ్మపేట, ఆగస్టు 29 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని గండుగులపల్లి ఇఎంఆర్ఎస్ పాఠశాలను భద్రాచలం ఐటిడిఎ ఎపిఓ డేవిడ్ రాజు మంగళవారం సందర్శించారు. పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించారు. కాగా విద్యార్థిని, విద్యార్థులకు వివిధ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎపిఓ హామీ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలలో మరింతగా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి నాగేశ్వరావు, జి కృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయులు పి ప్రసాద్, రాజకుమారి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటి ముందు ఆశాల ధర్నా




దమ్మపేట, ఆగస్టు 29 (ప్రభాతవార్త):
మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఇంటిముందు ఆశా కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు డిమాండ్ల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు అనుబంధ ఆశా కార్యకర్తలు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకురాలు ధనలక్ష్మి మాట్లాడారు. గ్రామాల్లో నిత్యం ప్రజల ఆరోగ్య పరిస్థితులపై అనేక సేవలందిస్తున్నప్పటికి ఆశా కార్యకర్తల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. తాము విపరీతమైన పనిభారంతో శ్రమదోపిడికి గురౌతున్నామని ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, అర్హులైన ఆశాలను 2వ ఎఎన్ఎంలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిట్టల అర్జున్, రైతు సంఘ నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, భారతి, నాగమణి, సమత, రజని, సునీత, జయ, విజయ పాల్గొన్నారు.

## ఆల్ఇండియా కరాటీ చాంపియన్ షిప్ దక్కించుకున్న ఆదివాసి ముద్దుబిడ్డ

దమ్మపేట, ఆగస్టు 29 (ప్రభాతవార్త):



ముంబాయిలో జరిగిన ఆల్ఇండియా కరాటీ చాంపియన్ షిప్‌లో మండలానికి చెందిన ఆదివాసి ముద్దుబిడ్డ మొదటి స్థానంలో నిలిచి ట్రోఫీ దక్కించుకున్నాడు. దమ్మపేట మండలానికి చెందిన దారబోయిన శ్రీను-భద్రమ్మ దంపతుల కుమారుడు సాయి విఘ్నేష్ గంగారం పాఠశాలలో చదువుతున్నాడు. కాగా పాఠశాల తరపున గోవాలో జరిగిన కరాటీ పోటీల్లో సిల్వర్ మెడల్, సర్టిఫికెట్లు సాధించగా ముంబాయిలో జరిగిన నేషనల్ టోర్నమెంట్‌లో గోల్డ్‌మెడల్, చాంపియన్ షిప్‌ను స్వంతం చేసుకున్నాడు. విఘ్నేష్ సాధించిన ప్రతిభకు పలువురు అభినందనలు తెలుపగా భవిష్యత్‌లో మరిన్ని ట్రోఫీలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.






## ఎన్టీఆర్ నాణెం ముద్రణపై కమ్మ సంఘం హర్షం

దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 29, (ప్రభాతవార్త):



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా రూ. 100 స్మారక నాణాన్ని విడుదల చేయడం పట్ల మండల కమ్మ సంఘం అధ్యక్షుడు పోతినేని వెంకట్రావు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని, దశ దిశలా వ్యాపింప జేసిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని అటువంటివ మహానుభావుడిని కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తూ రూ.100 నాణెంపై ఆయన ముద్ర వేయడం హర్షనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కమ్మ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిపాటి సత్యం, పారుపల్లి వీరభద్రం, పెనిగలపాటి కృష్ణయ్య, వంకా శ్రీనివాసరావు, మోహన్, అల్లాడి రమణ, చిన్ని మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల అభిమానుల సమావేశం





దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 29, (ప్రభాతవార్త):
దమ్మపేట మండలం, అల్లిపల్లి గ్రామంలోని రాష్ట్ర పామాయిల్ సంఘం అధ్యక్షుడు రామచంద్ర ప్రసాద్ నివాసంలో దమ్మపేట మండలానికి చెందిన తుమ్మల అభిమానులు మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు సీఎం కేసీఆర్ అన్యాయం చేశారని, తుమ్మలకు సీటు కేటాయించకపోవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలపై బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతుందని ముఖ్యమంత్రి పునరాలోచించి తుమ్మలకు న్యాయం చేయాలని కోరారు. తుమ్మల తీసుకునే నిర్ణయానికి మేమంతా కట్టుబడి ఉంటామని, ఆయన వెంటే మేము ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, తిరుమీధుల జేమ్స్, ఎర్రా వసంతం, మన్యం అప్పారావు, కాసాని ప్రసాద్, గుద్దే కోటేశ్వరరావు, రాజా, కొయ్యల అచ్యుతరావు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తెలుగు భాషపై మక్కువను పెంచుకోవాలి



కామేపల్లి, ఆగస్టు 29 (ప్రభాతవార్త):
కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం,తెలుగు భాష దినోత్సవంను కళాశాల ప్రిన్సిపల్ బి.విద్యాసాగర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. విద్యార్థులందరూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలని, చదువుతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని పిలుపునిచ్చారు. మాతృభాష తెలుగు పట్ల మమకారం అభిరుచిని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కె.వినోద్‌బాబు,అధ్యాపకులు డి.రాణి, వై.అనిత, కె.రేవతి, లక్ష్మీ, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, డాక్టర్ ఎస్‌కె అక్బర్ పాషా, ఎం.లాలయ్య, ఎండి రషీద్, ఎల్.రాజేశ్వరి, ఎస్‌కె కౌసర్ సుల్తానా, లైబ్రేరియన్ ఎం.గోపాలకృష్ణ, ఆఫీస్ సిబ్బంది శివ, జ్యోతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ఆందోళన




**వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశా వర్కర్లు ముట్టడించారు. వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల ఆశా వర్కర్లు వైరా పాత బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి బానోతు అమల మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీను నెరవేర్చడంలో, సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, 18 సంవత్సరాలుగా ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తున్నా నేటికి పనికి తగ్గ పారితోషికం మాత్రమే ఇవ్వడం వలన ఆశా వర్కర్లు చాలా నష్టపోతున్నారని, గ్రామాల్లో అన్ని రకాల వ్యాధులను గుర్తించి మందులను పంపిణీ చేయడంలో ఆశాలు కీలకపాత్ర పోషిస్తున్నారని, కొన్ని రకాల పనులకు పారితోషికం ఇవ్వడం లేదని, పారితోషికం ఇవ్వడానికి గవర్నమెంట్ హాస్పిటల్ డెలివరీలు ఉండాలని షరతులు విధిస్తున్నారని అన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం అందించాలని, ఉద్యోగ భద్రత కలినపంచాలని, పనిభారం తగ్గించాలని, కరోనా స్పెషల్ అలవెన్స్ రూ.16వేలు వెంటనే విడుదల చేయాలని, అన్ని రకాల రిజిస్టర్లను ప్రభుత్వం అందించాలని, నాణ్యమైన యూనిఫామ్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, వైరా రూరల్ కన్వీనర్ బాజోజు రమణ, ఏన్కూరు మండల కన్వీనర్ ఏర్పుల రాములు, ఆశా వర్కర్లు శైలజ, అనురాధ, సాయిబి, ప్రశాంతి, రజిత, నీలిమ, నాగమణి, కాంతి, కృష్ణవేణి, జ్యోతి, రేణుక, రజిని, కోటేశ్వరి, మంగ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థి ఎవరైనా ఐక్యంగా పనిచేస్తాం: రామ్మూర్తి నాయక్



**కారేపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధిష్టాన వర్గం నిర్ణయానికి అనుగుణంగా పర్టీ నిర్ణయించిన అభ్యర్థి ఎవరైనా ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపిస్తామని వైరా నియోజకవర్గ కాంగ్రెష్ నాయకులు టీపీసీసీ సభ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి, గుంపెల్లగూడెం, మాదారం, మంగళ్‌తండా, గోవిందతండా గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అనంతరం కారేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజాక్షేత్ర పర్యటనలో బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఉందని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓం ప్రకాష్ బూట్ నివాసంలో జరిగిన విలేకరుల సమావేవంలో రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ప్రజాక్షేత్ర పర్యటనలో కాంగ్రెష్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. దళితుల ముఖ్యమంత్రిని చేస్తానన్న వాగ్దానం ఏమైందని నిరుద్యోగ భృతి దళితులు 3ఎకరాల 3ఎకరాల భూమిని ఇస్తానన్న మాటను సైతం విస్మరించారని అన్నారు. రాబోయే ఎలక్షనలలో కాంగ్రెష్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ రూ. 500లకే గ్యాస్ సిలిండర్, గృహ లక్ష్మీ పథకం కింద 6లక్షలు అర్హత గల కుటుబానికి రూ. 12లక్షల దళిత బందు వంటి ముహత్తర సంక్షేమ పథకాలను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర మహిలా ఉపాద్యక్షురాలు పగడాల మంజుల, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ధరావత్ భద్రునాయక్, ఓం ప్రకాస్ టూబ్, బషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వండి

## -సుమారు రూ. 3.5లక్షల విలువగల బల్లలు వితరణ -డోలమైట్ జీఎం శివకుమార్



**కారేపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** కారేపల్లి విద్యార్థులు సమయాన్ని వృదా చేయకుండా భవిష్యత్ ఆలోచనలకు ప్రాధాన్యతనిస్తూ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని మాదారం డొలమైట్ మైన్ జనరల్ మేనేజర్ శివకుమార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మాదారం డోలమైట్ మైన్ సహకారంతో రూ. 3లక్షల 50వేల వలువ గల పల్లెలను మంగళవారం డోలమైట్ మైన్ జనరల్ మేనేజర్ శివకుమార్ అంజదేశారు. ఈ



సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.... విద్యార్థులు సెల్ ఫోన్ కెరియర్ కనుగుణంగా వినియోగించుకోవాలన్నారు. మన ఆలోచనలకు తగ్గట్టుగానే మన భవిష్యత్ ఉంటుందని ఈ విషయాన్ని విద్యార్థులు అవగాహన చేసుకోవాలన్నారు. గతం గురుంచి ఆలోచించకుండా ప్రస్తుత సమయంలో మనం చేస్తున్న ఆలోచన విధానం మన భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మైన్స్ యాజమాన్యం సామాజిక బాద్యతలో భాగంగా జూనియర్ కళాశాలకు మౌలిక సదుపాయాలు సమకూర్చే క్రమంలో తమ సహకారం అందజేసినట్లు తెలిపారు. అకాడమీ ఆఫన గాండియన్ స్టడీస్ నిర్వాహకులు అశోక్ మాట్లాడుతూ.... గాంధీజీ ఆశయాలను నిరంతరం పాటిస్తూ సమాజాభివృద్ధికి తమ వంతు సహకారం అందివ్వాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ చెట్లను పెంచుతూ వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. కళ్యాశాల ప్రిన్సిపాల్ సింహాచలం మాట్లాడుతూ.... విద్యార్థులకు మూడున్నర లక్షలు విలువగల బల్లలు అందజేసిన డోలమైట్ యామజాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత చదువులు చదువుతున్నారని పాఠవాలకు విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో అందరి సహకారం ఎంతైనా అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం డోలమైట్ మైన్ సీనియర్ మేనేజర్ హెచ్ఆర్ చిట్టి రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్స్ జి జయప్రకాష్, మోహన్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, పారల్లసారధి, వనిత, బాబురావు, లక్ష్మీనారాయణ, యాకయ్య, ఖాసీం, రమా, రాంబాబు, పాషా, కృష్ణవేణి, సతీష్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



**వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో సమావేశంలో ఆదూరి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ మదన్‌లాల్‌ను గెలిపించుకోవాలని ఆయన ఎమ్మెల్యేగాఉన్నప్పుడు మన వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అలాంటి నాయకుడు మన నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉంటే ప్రతిఒక్క మండలాలు, గ్రామాలు బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగు నాగబాబు, కర్లకంటి రాము, చాట్ల దానియేలు, మోదుగు విజయ్, కర్లకంటి హనుమంతరావు, రఘు, భాస్కర్, లూకా, బాలు, మోదుగు నాగరాజు, కొమ్ము నాగబాబు, రవి, సాయి, ప్రేమ్, కోటేశ్వరరావు, వాసు, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మంచినీటి బోరు ఏర్పాటు



**ఇల్లెందు రూరల్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య ఆధ్వర్యంలో మంచినీటి బోరు పంపు నిర్మాణం చేపట్టారు. ఇల్లెందు మండలంలోని తిలక్‌నగర్ గ్రామ పంచాయతీలో ఎంపీటీసీ పాయం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ నిధుల నుంచి ప్రజలకు అవసరమైన బోరును మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురేందర్ ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని అందుబాటులో ఉండే విధంగా కోరం కనకయ్య ప్రజలకు మంచినీరు అందించడానికి తన సొంత నిధుల నుంచి బోరును వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురేందర్, ఆత్మకమిటీ చైర్మన్ ముక్తి కృష్ణ, స్వయంగా దగనగరుండి బోరును వేయించారు.

# తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి నాయకుల వినతి



**దమ్మపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:** టిడిపి రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా మరలా ఎన్నికల సమయంలో కొత్తహామీలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, నాయుడు వీరాస్వామి, నాయుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ దుకాణాలను పరిశీలించిన డీఆర్‌డీవో

సత్తుపల్లి, ఆగస్టు 29, (ప్రభాతవార్త): మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రధానమంత్రి పథకం కింద మహిళలు ఉపాధి పొందడానికి మహిళలు రూరల్ ఔట్‌లెట్స్ గ్రామీణ దుకాణాల పనితీరు పట్ల ఖమ్మం డిఆర్‌డివో విద్యా చందన మంగళవారం పరిశీలించారు. మండలంలోని బుగ్గపాడు, కాకర్లపల్లి, కిష్టాపురం, గంగారం పంచాయతీలలో మహిళలు (ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్) సెంట్రల్ స్కీమ్ కింద బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకొని పైన తెలిపిన గ్రామాలలో రుణాలు పొంది ఉపాధి పొందుతున్న మహిళల పనితీరును ఆమె



పరిశీలించారు. కాకర్లపల్లిలో టి. విజయలక్ష్మీ అనే మహిళ రూ. 5.50 లక్షలు తీసుకొని బ్యాకరీ ఏర్పాటుకు, గంగారంలో ధర్మావతి 3.10 లక్షలతో గ్రైండర్ మరియు చిల్లీ మిషనరీ, కిష్టాపురంలో డి.నిరోష రూ. 1 లక్ష రుణంతో విస్తరాకుల మిషన్ ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నటువంటి వారిని డీఆర్‌డివో పలు



సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ పథకం కింద బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని లబ్ధి పొందుతున్న మహిళలు వారి వారి వ్యాపారాభివృద్ధి మరింత విస్తరింపజేసుకొని మీ కాళ్ల పై మీరు నిలబడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరామ్, ఎంపీవో కృష్ణయ్య, డిపిఎంలు దర్గయ్య, శ్రీనివాస్, ఏపిఎం సుబ్బారావు, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణయ్య, నరేంద్ర, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో ఛాంపియన్ షిప్ సాధించిన డీఏవి స్కూల్ విద్యార్థులు

సత్తుపల్లి, ఆగస్టు 29, (ప్రభాతవార్త): ఈనెల 27వ తేదీన సినీ హీరో సుమన్ తల్వార్ కప్ 2023 ముంబై పునకోసి ఫోటో ఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ ముంబైలో నిర్వహించిన ఈ పోటీలలో సత్తుపల్లి మండలంలోని గంగారంలోగల సాయి స్ఫూర్తి డీఏవీ స్కూల్ విద్యార్థులు విజయదంకా మ్రోగించి చాంపియ న్ షిప్‌లో 6 పతకాలు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తనుకు శేషసాయిశ్రీ మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. మూడు స్వర్ణ పతకాలు, రెండు రజత పతకాలు, ఒక కాంస్య పతకం మొత్తం 6 పతకాలు సాధించి పాఠశాల పేరును నిలబెట్టారు. బాలికల కరాటే విభాగంలో ఐ. రిషి ప్రమీల స్వర్ణపతకం, బాలుర కరాటే విభాగంలో డి. సాయి విగణేష్ స్వర్ణ పతకాన్ని, బాలుర



విభాగంలో సిహెచ్ .విష్ణు హర్ష స్వర్ణ పతకాన్ని, బి. యశ్వంత్ రజత పతకం, బి. మోహిత్ సాయి రజత పతకాన్ని, బి. అభిమార్ కాంస్య పతకాన్ని సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ శేష సాయి శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను, కరాటే మాస్టర్ ఆర్. బాలకృష్ణను సాయి స్ఫూర్తి గౌరవ చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా.బండి పార్థసారథిరెడ్డి, తెలంగాణ డీఏవీ రీజనల్ ఆఫీసర్, వీఎస్ఎన్‌కె. శేషాద్రి, సాయిస్ఫూర్తి డీఏవీ స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత, సాయి స్ఫూర్తి కళాశాల డైరెక్టర్ డా. సీహెచ్. విజయ్ కుమార్‌లు విద్యార్థులను అభినందించారు.

# నియోజకవర్గంలో కొండూరు విస్తృత పర్యటన

## మిట్టపల్లిలో కోలాట,నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు

సత్తుపల్లి, ఆగస్టు 29, (ప్రభాతవార్త): సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టికెట్టు కోసం కృషి చేస్తున్న సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ సత్తుపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎ న్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా కొండూరు సుధాకర్ నియోజకవర్గంలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డిలు ప్రకటించిన కాంగ్రెస్ మానిఫెస్టోను గ్రామాలోని ప్రజలకు వివరిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందిస్తూ వస్తున్న సుధాకర్ ప్రజా సేవ చేయాలనే ఆలోచనతో జిల్లా స్థాయి ఉద్యోగాన్ని సైతం

వదులుకొని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసి సత్తుపల్లి కాంగ్రెస్ టికెట్ కోసం ఆశిస్తూ

మండలాల్లో ముమ్మరంగా ప్రజలను కలుసుకుంటూ ప్రజా సేవ చేస్తానని వారి ఆశీర్వచనాలు పొందుతున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో శుభ, అశుభ కార్యక్రమాలకు సైతం హాజరై ప్రజల యొక్క అభిమానాలను చూరగొంటున్నారు. తల్లాడ మండలం,



మిట్టపల్లిలో కొండూరు సుధాకర్‌కు మహిళలు పెద్ద ఎత్తున కోలాట, నృత్య ప్రదర్శనలతో గ్రామాలలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిత్యవసరమైన గ్యాస్ బండధర రూ. 500 లకే ఇస్తుందని, రైతులకు ఒకే దఫా రూ. 2 లక్షలు రుణ మాఫీ, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఉచితంగా స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తదితర పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందించనుందని వివరించారు. సత్తుపల్లిలోని కొత్తూరులో బండి శ్రీనివాసరెడ్డి తండ్రి మాధవరెడ్డి మృతి చెందగా ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళ్ళ అర్పించారు. అలాగే పెనుబల్లిలో నాగేంద్రమ్మ అనే మహిళ మృతి చెందగా ఆమె భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళ్ళ అర్పించారు. అదే విధంగా తల్లాడ మండలం రామచంద్రాపురంలో రేగళ్ల ఆదిలక్ష్మీ మృతి చెందగా ఆమె భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళ్ళ అర్పించారు. అలాగే కుర్లవల్లిలో ఐలూరు నాగమ్మ కుటుంబాన్ని కొండూరు సుధాకర్ పరామర్శించారు. పెనుబల్లిలో పర్యటించిన పలువురిని కొండూరు సుధాకర్ కలిశారు. ఆయన వెంట ఆచంట శ్రీను, మిద్దె వెంకటేశ్వరరావు, బజ్జూరి వంశీలతో పాటు గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి, తోట గణేష్, ఐలూరి వెంకట కోటి రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, వంగా



దమోదర్, మల్లెల రాజా తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారానికి నేరుగా సంప్రదించండి

కల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



సమస్యల పరిష్కారానికి నేరుగా సంప్రదించాలని కల్లూరు ఆర్డిఓ అశోక్ చక్రవర్తి ప్రజలను కోరారు. మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని భూ సమస్యలు, ధరణి సమస్యలు, ఓటర్ సమస్యలు తదితర సమస్యలపై కార్యాలయంలో ప్రతి సోమవారం నేరుగా తనను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలోని కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ మండలాల ప్రజలకు ప్రతి సోమవారం అందుబాటులో ఉండి, వారి సమస్యలను దరఖాస్తుల రూపంలో తీసుకుని పరిష్కరిస్తానని ఆర్డిఓ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల ఏజెంట్లతో కాంగ్రెస్ సమీక్ష



కల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: కల్లూరు కృష్ణపంక్షన్‌హాల్‌లో మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికలతో చేపట్టబోయే కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేయాలని, డిక్లరేషన్ యూత్, డిక్లరేషన్ దళిత గిరిజన డిక్లరేషన్ మహిళలకు, నిరుదోయగుల కోసం చేపట్టబోయే పథకాలను ఇళ్లు, ఇళ్ళ స్థలాలు లేనివారికి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అవగాహన కల్పిస్తూ పార్టీ గెలుపు కోసం కృషిచేసేందుకు పూర్తి స్థాయి కమిటీలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, పట్టా సీతారాములు, మనోహర్‌రెడ్డి, కొండూరు కిరణ్, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ర్యాలీ

కల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని హనుమాన్ తండా గ్రామం నుంచి కల్లూరు పట్టణం, చిన్నకోరుకొండి వరకు ద్విచక్ర వాహనం, కార్లతో ర్యాలీలు బుధవారం జరుగుతాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పంపిణీ చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చైతన్యపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మువ్వా విజయ్‌బాబు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు యాస వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, మట్టూరు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డిఏఓ బాధ్యతల స్వీకరణ

కల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



కల్లూరు డివిజనల్ పరిపాలనా అధికారిగా కె. శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్ నుంచి బదిలీపై కల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు బొకేలు, పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యాలయం పని దినాల, పని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకటేశ్వర్‌రావు, సిబ్బంది పూర్ణ, షమ్మి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి అండగా ఉన్న రాయలకే పాలేరు టిక్కెట్ ఇవ్వాలి



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
పదవుల కోసం పార్టీలో చేరే వారు కాకుండా కష్ట కాలంలో పార్టీకి అండగా ఉన్న రాయల నాగేశ్వరరావుకి పాలేరు టికెట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా మండల పరిధిలోని దమ్మాయిగూడెం సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో జరిగని ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులను కాంగ్రెస్ పార్టీలో ఉన్న బూత్ కమిటీ ఏజెంట్లు అందరూ కొత్త ఓటర్లను నమోదు చేసి కార్యక్రమం చేపట్టాలన్నారు. పాలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు, సైనికులు లాగా పనిచేసి పాలేరు కాంగ్రెష్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. పాలేరు కాంగ్రెష్ అభ్యర్థిగా 2018 ఎలక్షన్‌లో పోటీ చేసి గెలుపొందిన కందాళ ఉపేందర్‌రెడ్డి పార్టీ మారినప్పుడు నుండి కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేసి కాంగ్రెస్ కార్యకర్తలకు నేనున్నానని అండగా నిలుస్తు కాంగ్రెస్ అధిష్టానం పిలుపుమేరకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ గుడి, బడి, చనిపోయిన కుటంబాలకు తన వంతు సహాయం చేస్తూ నియోజకవర్గంలో ఎవ్వరు పిలిచిన పలికే నాయకులు రాయల నాగేశ్వరరావుకి పాలేరు టికెట్ కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాజా సత్యనారాయణ ఎంపీటీసీ పాషా నాయక్, మాజీ సర్పంచన వెంకన్న వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు ఎన్ రాములు, రమణ ఖాదర్, శంకర్, బ్రహ్మయ్య, శ్రీను, భద్రు, హన్మంత్, ఉపేందర్, పతన దేవేందర్, మల్సూర్ మల్లయ్య, నారాయణ, వెంకన్న, ఎన్ఎస్‌యుఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్, నాగేష్, రాజేందర్, మహేష్, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు నామ ముత్తయ్య ట్రస్ట్ ఖాకీ చొక్కాలు పంపిణీ



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
నామ ముత్తయ్య ట్రస్ట్ ఆద్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజీలో మంగళవారం నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో మండలంలోని జల్లేపల్లి , పాతర్లపాడు, సుబ్లేడ్ , బంగ్లా ఆటో అడ్డాలకు సంబంధించి 20 గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... ఎంపీ నామ నాగేశ్వరరావు పేదలకు చేదోడు వాదోడుగా ఉంటూ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తూ నామ ముత్తయ్య ట్రస్ట్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజాభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఉపాధ్యాక్షులు మల్లారపు శ్రీదర్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ బావా వేణుగోపాలకృష్ణ, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, పాతర్లపాడు, జల్లేపల్లి, జోగ్గులపాడు, సుబ్లేడు గ్రామ శాఖ అద్యక్షులు జడల నగేష్, దివ్వెల శ్రీనివాస్, యాసా యాదగిరి, పోలెపొంగు రామచంద్రు, సర్పంచ్‌లు బోడా మందానాయక్ చంద్రుగొండ, బానోత్ రంగా గోల్‌తండా, ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చందు, పార్టీ మండల నాయకులు వనవాసం వెంకటరెడ్డి, వశపొంగు మల్లయ్య, షేక్ జానీబాబా, షేక్ సలీం, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మల్లారపు శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు డి శ్రీనివాస్, మదెద్ల రమేష్, ఎం ఆనందరావు, పోట్ల ఉపేందర్, రాంబాబుతో పాటు తిమ్మిడి వెంకటేశ్వర్లు, స్థానిక పార్టీ కార్యకర్తలు రాందాస్, వెంకట్, రాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజేఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఆవుల

**ముదిగొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త :**



ముదిగొండ మండలం ఎంజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంజెఎప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19న హైదరాబాదులో జరిగిన మాదిగ జర్నలిస్టుల పోరం జాతీయ కమిటీలోకి ˇ మండలం పమ్మి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టుల ఆవుల రామారావును జాతీయ కార్యవర్గాన్ని ఆమోదం తెలిపి మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. ఆవుల రామారావు మాట్లాడుతూ.... నామీద నమ్మకంతో జాతీయ ఎంజెఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నందుకు మందకృష్ణ మాదిగకు జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతాయుతంగా నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికైన ఆవుల రామారావును ఎంజెఎఫన జిల్లా కమిటీ మండల పాత్రికేయుల బృందం అభినందనలు తెలిపారు.

## పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కల నివారణకు మందు స్ప్రే

**కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలు, కలుపు మొక్కల నివారణ కొరకు కలుపు మందును మంగళవారం పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారావత్ రాంజీనాయక్, పాఠశాల ఉపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, సుంకు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావా



**కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావాను మంగళవారం అందించారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని, ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ రాంజీనాయక్, పాఠశాల ఉపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, సుంకు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు



**నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
వ్యవహారిక భాషా పితామహుడు, ఆధునిక తెలుగు భాషకు అవిరళంగా కృషి చేసిన గిడుగు వేంకటరామమూర్తి చిరస్మరణీయుడని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా గిడుగు వేంకటరామమ్మూర్తి చిత్రపటంకు ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ వ్యవహారిక భాష కోసం, సపర భాషాభివృద్ధి కొరకు గిడుగు వేంకటరామమూర్తి జీవితకాలం కృషి చేసారని ఆమె కొనియాడారు. తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ విద్యార్ధి దశ నుండే ప్రతి ఒక్కరు మాతృభాష పట్ల ఎక్కువ మక్కువ కలిగి ఉండాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధిపతి కోటమ్మ, కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు జానకిరామారావు, సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ బి.నాగేశ్వరరావు, మాధవి, కవిత, అనిత, డాక్టర్ వెంకట్రాజం, వాణి, కోటేశ్వరరావు, అప్పారావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

## స్వీపర్‌ల సమస్యలను పరిష్కరించండి



**నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమామ్‌ఖాదర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు వివిద ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌లు చేస్తున్న రిలేనిరాహారదీక్షలు మంగళవారం నాటికి 65వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలల స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమామ్‌ఖాదర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రిలేనిరాహారదీక్షలు చేస్తున్నా ప్రభుత్వ పాలకులు ఏమాత్రం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని ఆయన చెప్పారు. స్వీపర్‌లకు కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, రూ.15లక్షలు ఇన్స్‌రెన్స్ కల్పించాలని, పార్టుటైమ్ స్వీపర్‌లను ఫుల్‌టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, చనిపోయిన స్వీపర్‌ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, చనిపోయిన రోజున దహన ఖర్చులకు రూ.10వేల 5వందలు ఇవ్వాలని, సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి స్వీపర్‌లను విధులలోకి తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్యా, నాయకులు బి.పుల్లయ్య, బాబు, టి.అంజయ్య, ఎం.సత్యనారాయణ, డి.సక్య పాల్గొన్నారు.

## జానయ్యయాదవ్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
సూర్యాపేట జిల్లా యాదవ సంఘం నాయకుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టి జానయ్యయాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని నేలకొండపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు కనకబండి రమేష్‌యాదవ్ డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. జానయ్యను ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా పిడియాక్టు పెట్టించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి జగదీశ్వరరెడ్డికి యాదవ సంఘం తగిన గుణపాఠం చెబుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మల్లెబోయిన ఉపేందర్ యాదవ్, చల్ల వెంకటప్పయ్య యాదవ్, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుండి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

## అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్ వీపీ గౌతమ్



**ఖమ్మం, ఆగస్టు 29, ప్రభాతవార్త ః**

సెప్టెంబర్ 1 నుండి చేపట్టే అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్మీ సబ్ మేజర్ వర్జిలాల్ జల్‌తో కావాల్సిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని మొదటి దశ రాత పరీక్ష ఆన్‌లైన్ ద్వారా నిర్వహించగా 7397మంది అభ్యర్థులు ఎంపికైనారని వీరికి రెండో దశలో శారీరక, వైద్య పరీక్షలు సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతాయన్నారు. బ్యారికేటింగ్ ఏర్పాట్లు టాయిలెట్ల ఏర్పాటు చేయాలన్నారు. ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. లైటింగ్ ఏర్పాట్లు చేసి కావాల్సిన వైద్యులు అత్యవసర మందులతో సిద్ధంగా ఉంచాలన్నారు. అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, మున్సిపల్ డిఈ రంగారావు,



అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అలుపెరుగని పోరాట యోధుడు సిద్ది వెంకటేశ్వర్లు

**- ఎర్రజెండాను నమ్ముకున్న కార్యకర్తలకు భరోసా సిద్ది**

**- పాలొనగన్న కూనంనేని, చాడా**

**పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:**



స్వార్ధ ప్రయోజనాల కోసం జెండాలు, ఎజెండాలు మారుస్తూ రాజకీయాలను మలినం చేస్తున్న ప్రస్తుత తరుణంలో అందుకు భిన్నంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాకా ఒకే జెండాతో మమేకమైన నికార్సైన కమ్యూనిస్టు, అలుపెరుగని పోరాట యోధుడు సిద్ది వెంకటేశ్వర్లు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకటరెడ్డిలు అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలో సిద్ది వెంకటేశ్వర్లు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజా ఉద్యమాలను తారా స్థాయికి చేర్చి పార్టీ బలోపేతానికి బాటలు వేసిన బలమైన ప్రజానాయకుడు సిద్ది అని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థి సంఘం మొదలు యువజన, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నేతగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఆయన అనేక పదవులను అదిరోహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, భాగం హేమంతరావు, సాబీర్‌పాషా, పోటు ప్రసాద్, మహ్మద్ మౌలానా, రావులపల్లి రాంప్రసాద్, దండి సురేష్, సూర్యదేవర రాంమోహన్‌రావు, కల్లూరి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.



## పంట నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

**కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:**

పంట నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో పంట నమోదు, ఆయిల్‌ఫామ్ సాగు, రైతు సంక్షేమ పథకాలు, రైతుబంధు, రైతుబీమా, పీఎం కిసాన్, ఎరువులు, విత్తనాలు సరఫరా తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన అధికారులతో సమావేశం నిర్వహించారు. సంప్రదాయ పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టే విధంగా రైతులను చైతన్యపర్చాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని చెప్పారు. ఆయిల్‌ఫామ్ సాగును పెదనద ఎత్తున పంట మార్పిడి ద్వారా చేపట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను నెలవారీగా ఖచ్చితంగా నూరుశాతం సాధించాలని వ్యవసాయ అధికారులు, ఏఈవోలను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, ఏడీఏ టెక్నికల్ లాల్‌చంద్, ఏడీ టెక్నికల్ సాయి నారాయణ, దీపక్ ఆనంద్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఐటిడిఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ ఏటీడీవో

**భద్రాచలం ప్రభాతవార్త:**



మల్టీజోనల్‌కు సంబంధించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్‌ను మహబూబాబాద్ ఏటీడీఓ సత్యవతి మంగళవారం పీఓ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందించి అభినందించారు. మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పీఓ ఆమెకు సూచించారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి




**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:**

ధరణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ధరణి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, మీ సేవా, పెండింగ్ మీ సేవా ధృవీకరణ పత్రాలు, జీవో నంబర్ 58,59,76, సీతమ్మసాగర్, దేవాదాయ, రెవెన్యూ, అటవీ భూములపై సంబంధిత అధికారులతో సేమీక్షించారు. పాస్‌బుక్‌లలో కరెక్షన్లు కోసం వచ్చిన ధరఖాస్తులను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని, ధరణి ఫైళ్లను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని, కూలంకశంగా పరిశీలించిన తర్వాత మాత్రమే సిఫార్సు చేయాలని అన్నారు. ఇప్పటి వరకు ఉన్న ధరఖాస్తులు రానున్న 15 రోజుల్లో మొత్తం క్లియర్ చేయాలని అన్నారు. ధరణి మాడ్యూల్‌లో ధరఖాస్తు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమూలపై గతంలో ఇచ్చిన



నివేదిక ప్రకారం పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. కోర్టు కేసుల్లో జాపనయం లేకుండా సకాలంలో కౌంటర్ దాఖలు చేయాలని అన్నారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు వచ్చిన లబ్దిదారుల విచారణ ప్రక్రియ పూర్తి చేసి ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులకు సిఫార్సు చేయాలని అన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా ధృవీకరణ పత్రాలు జారీకి వచ్చిన ధరఖాస్తులు విచారణ ప్రక్రియ రెండు రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్, అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌వో రవీంద్రనాథ్, ఇరిగేషన్ ఎస్‌ఈ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్డీవోలు శిరీష, మంగీలాల్, ఎస్‌డీసీ కాశయ్య, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఖైదీలకు న్యాయఅవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ జడ్జీ వెంకటేశ్వర్లు

**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాచలం స్పెషల్ జైల్‌ను మంగళవారం స్థానిక ఇంచార్జి జడ్జీ వెంకటేశ్వర్లు సందర్శించారు. జైలు నందు నేరం మోపబడిన ముద్దాయిలకు అక్కడ వసుతులు పరిశీలించారు. తదుపరి ఖైదీలకు న్యాయ



అవగాహన కలిపిస్తూ వారికి లీగల్ సమస్యలపై ఉన్న వెసులుబాటు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ లాయర్ బాసం శారద, జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ మెంబర్ డి.సంధ్య, లాయర్ జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్, లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోండి

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:**



రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు. వచ్చేనెల 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, ఇ పెట్టి చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, బ్యాంక్ ప్రీ లిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరుపక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం, ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 ః**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా మణుగూరు పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన కల్పనకు రూ.18వేలు విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.